నేటి దినపత్రిక
సూర్య ఉత్తరాంధ్ర
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం విజయనగరం శ్రీకాకుళం
గురువారం 7-3-2024 పేజీలు 12

### ఇన్నాళ్లకు గుర్తొచ్చింది..

# హెచ్చరిక బోర్డు'!

### విశాఖ ఫ్లోటింగ్ బ్రిడ్జిపై అధికారుల నోటీసులు

### వాతావరణం అనుకూలించాలంటూ బ్యానర్లు




**విశాఖపట్నం,మార్చి 6, మేజర్‌న్యూస్:** విశాఖ తీరంలో ఫ్లోటింగ్ బ్రిడ్జి నిర్వాహణపై అధికారులు పూటకోతీరులా వ్యవహరిస్తున్నారు. ఎప్పుడెప్పుడు ఆ అనుభూతిని పొందుదామా అని ఎదురు చూస్తున్న పర్యాటకులకు వీఎంఆర్‌డీఏ అధికారులు రోజుకో షాక్ ఇస్తున్నారు. 10రోజుల క్రితం వైసీపీ నేతలు అట్టహాసంగా ప్రారంభించిన ఫ్లోటింగ్ బ్రిడ్జి ఇప్పటికీ అందుబాట్లోకి రాలేదు. వాతావరణ పరిస్థితుల అనుకూలతను బట్టి సందర్శకులను అనుమతిస్తామని ఇప్పుడక్కడ బ్యానర్లు ప్రదర్శించారు. సేఫ్టీ డ్రిల్స్‌లో భాగంగా ఫ్లోటింగ్ బ్రిడ్జి టి జంక్షన్‌ను వేరు చేసి పరిశీలనలో ఉంచామని, తిరిగి బ్రిడ్జిని జత చేసి సందర్శకులకు అనుమతిస్తామని అధికారులు సూచన బోర్డులేర్పాటు చేశారు. దీనిని బట్టి మిగతా 2లో

# సీఎం సభకు సర్వం సిద్ధం

### మంత్రి అమర్‌నాథ్ నేతృత్వంలో విస్తృత ఏర్పాట్లు

### ఎన్నికల ముందు జరుగుతున్న సభపై భారీ అంచనాలు- భారీగా తరలివస్తున్న పార్టీ శ్రేణులు

అనకాపల్లి, మార్చి 6, మేజర్ న్యూస్: ఎన్నికలకు ఎంతో సమయం లేదు. అన్ని రాజకీయ పార్టీలు ఈ ఎన్నికలను ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నాయి. ప్రతిపక్షాలన్నీ ఏకమై





జగన్మోహన్ రెడ్డిని ఎదుర్కొనేందుకు సర్వశక్తులు ఒడ్డుతున్నాయి. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మాత్రం గడిచిన 5 ఏళ్లలో తాను అందించిన సుపరిపాలనను, ప్రజలను నమ్ముకుని ఓట్లు అడిగేందుకు జనం మధ్యకి వెళ్తున్నారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న సిద్ధం సభలకు ప్రజల మిగతా 2లో

# ఐదేళ్లలో సీఎం జగన్ చేసిందేమీ లేదు

### సీఎం 'విశాఖ విజన్' చూస్తుంటే నవ్వొస్తోంది-కనీసం ఒక్క ఇన్సిట్యూట్ ఏర్పాటు చేశారా?-ఏ పార్టీ కావాలో విశాఖ ప్రజలకు తెలుసు-ఎమ్మెల్సీ ఎన్నికలలో ఏమైందో గుర్తు లేదా?-మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు



**విశాఖపట్నం,మార్చి 6, మేజర్‌న్యూస్:** వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో జరిగిన అభివృద్ధి ఏమీ లేదని టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు విమర్శించారు. సీఎం చెప్పిన 'విశాఖ విజన్' చూస్తుంటే నవ్వొస్తుందన్నారు. బుధవారం ఎంవీపీ కాలనీలోని తన మిగతా 2లో

# ప్రభుత్వానికి సంక్షేమము అభివృద్ధి రెండు కళ్ళు

### మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణ దాస్- గ్రామానికి రోడ్డు వేసా..ధైర్యంగా ఓట్లు అడుగుతున్నా - ఇచ్చిన మాట, చేసిన సవాల్ నిలబెట్టుకున్న దాసన్న



**నరసన్నపేట మార్చి 6 మేజర్‌న్యూస్ :** రావులవలస గ్రామంలో ఘనంగా రోడ్డు, సచివాలయం , వైయస్సార్ విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమాలలో పాల్గొన్న మాజీ ఉప ముఖ్యమంత్రి నరసన్నపేట శాసనసభ్యులు ధర్మాన కృష్ణ మిగతా 2లో

# 8న మాంసం దుకాణాలకు సెలవు

**విశాఖపట్నం,మార్చి 6, మేజర్‌న్యూస్:** మహాశివరాత్రి సందర్భంగా ఈనెల మార్చి 8వ తేదీ (శుక్రవారం) న మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ పరిధిలో అన్ని మాంసం దుకాణాలకు సెలవు ప్రకటించడమైనదని జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ బుధవారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. మహాశివరాత్రి మిగతా 2లో

# మద్యం మత్తులో యువత ఏమవుతుందో భవిత !

### - మంచినీరు లేని గ్రామం ఉందేమో - మద్యం లేని గ్రామం మాత్రం లేదు

**నరసన్నపేట, మార్చి 6, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మంచినీరు లేని గ్రామం ఉందేమో గాని మద్యం లేని/ దొరకని గ్రామం లేదని అనడంలో అతిశయోక్తి లేదు. మద్యానికి బానిస అయిన యువత నేరాలు వైపు దూసుకు పోతున్నారు. ప్రతి గ్రామంలోనూ బాహటంగా తెరుచుకున్న బెల్ట్ షాపులు, దగ్గరలోని ప్రభుత్వ మద్యం దుకాణాలు కావలసినంత మద్యాన్ని అందిస్తూ తమ మిగతా 2లో




# ఆందోళనలో లోకం..?

### -నెల్లిమర్లలో తెలుగుదేశం రీ సర్వే..?

### -సర్వేలో టీడీపీ ఆశావాహుడు బంగార్రాజు వైపు మొగ్గు ఒక్కటైన క్యాడర్-జనసేన అభ్యర్థికి సహాయ నిరాకరణ

### -సామాజిక సమీకరణాలు నేపథ్యంలో విశాఖ దక్షిణకు మాధవిను మార్చే ఆలోచన-గరం గరంగా నెల్లిమర్ల రాజకీయాలు



**విజయనగరం బ్యూరో, మార్చి 6, మేజర్ న్యూస్:** విజయనగరం జిల్లా నెల్లిమర్ల అసెంబ్లీ నియో జకవర్గం లో తెలుగుదేశం పార్టీ రీ సర్వే చేస్తున్నట్లు తెలుస్తోంది. తెలుగుదేశం జనసేన ఉమ్మడి అభ్యర్థిగా జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జి లోకం మాధవి కి ప్రకటించారు. ఈ నేపథ్యంలో నెల్లిమర్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీలోని నాయకులు జనసేన అభ్యర్థి లోకం మాధవికి సహాయ నిరాకరణ చేస్తున్నారు. తూర్పు కాపు సామాజిక వర్గానికి చెందిన ఓటర్లు నియోజకవర్గంలో సుమారు 50శాతం గా ఉన్నారు. అటువంటి నియోజకవర్గంలో బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన లోకం మాధవికి ఎమ్మెల్యే టిక్కెట్టు కేటాయించడంతో తెలుగుదేశం పార్టీలో ఉన్న నాయకులు గుర్రుగా ఉన్నారు. ఇప్పటికే నెల్లిమర్ల నియోజకవర్గంలోని నాలుగు మండలాల అగ్ర నాయకులు సమావేశాలు ఏర్పాటు చేసుకుని తూర్పు కాపు సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులకు టిక్కెట్ ఇస్తేనే




# సీఎం సభకు సర్వం సిద్ధం

మొదటిపేజీ తరువాయి

నుంచి భారీగా మద్దతు లభిస్తోంది. జనం లక్షలాదిగా తరలివచ్చి సభలను విజయవంతం చేస్తున్నారు. దీంతో పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నెలకొంది. ఈ నేపథ్యంలో గురువారం పిసినికాడ లో జరగనున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సభ పై భారీ అంచనాలే ఉన్నాయి. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో భాగమైన చేయూత లబ్ధిదారులకు నాలుగో విడత లబ్ధిని అందించే కార్యక్రమాన్ని ఈ సభ నుంచే నిర్వహించనున్నారు. ఎన్నికలకు ముందు జరుగుతున్న ఈ సభ ఎన్నికల శంఖారావానికి నాంది పలుకుతుందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఇప్పటికే ప్రకటించారు. దీంతో వైసీపీ శ్రేణులు రెట్టించిన ఉత్సాహంతో ఈ సభను విజయవంతం చేయడానికి సిద్ధమవుతున్నారు. ఈ సభలో జగన్మోహన్ రెడ్డి కీలక ప్రసంగం చేయనున్నారని పార్టీ నాయకులు విశ్లేషిస్తున్నారు. ఈ ఎన్నికల ప్రచారానికి ఈ సభే నాంది ప్రస్తావన కాబోతుందని చెప్పక తప్పదు. కసింకోట మండలం పిసిడికాడ గ్రామంలో జరగనున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సభ ఉమ్మడి విశాఖ జిల్లాలోని పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపడంతో పాటు, రానున్న ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేసినట్టు అవుతుందని పార్టీ నాయకులు భావిస్తున్నారు. అంతేకాకుండా పార్టీ విజయానికి కూడా ఎంతో దోహదపడుతుందని నాయకులు అంచనా వేస్తున్నారు. ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ వైయస్సార్ చేయూత నాలుగో విడత కార్యక్రమంలో భాగంగా పిసినికాడలో ఏర్పాటు చేసిన సభ నుంచి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి 25 లక్షల మందికి చేయూత లబ్ధిని అందించనున్నారని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మహిళలకు ఐదు సంవత్సరాలలో సుమారు 70 వేల రూపాయల లబ్ధిని అందజేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని అన్నారు. అదేవిధంగా అనకాపల్లి జిల్లాగా ఏర్పడిన తర్వాత తొలిసారిగా ఆయన ఈ నియోజకవర్గానికి వస్తున్నారని మంత్రి అమర్నాథ్ తెలియజేశారు. ముఖ్యమంత్రికి మహిళలు ఘనంగా స్వాగతం పలకాలని మంత్రి అమర్నాథ్ విజ్ఞప్తి చేశారు. అలాగే పిసినికాడ సభకు మహిళలు పెద్ద సంఖ్యలో వచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇదిలా ఉండగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాల్గొనబోయే సభ ఏర్పాట్లు పూర్తయ్యాయి. సభా వేదికను సర్వాంగ సుందరంగా అలంకరించారు. వేలాదిమంది సభికులు కూర్చునేందుకు వీలుగా ప్రాంగణాన్ని సిద్ధం చేశారు. సభకు వచ్చే ప్రజలకు ఎటువంటి అసౌకర్యం లేకుండా చర్యలు తీసుకున్నారు. బస్సులు, ఆటోలు తదితర వాహనాలపై వచ్చేవారికి వేదిక సమీపంలోనే పార్కింగ్ స్థలాన్ని సిద్ధం చేశారు. కసింకోట ఎంపీడీఓ కార్యాలయం అవరణలో ఏర్పాటు చేసిన హెలిపాడ్ పరిశీలించడానికి హెలికాప్టర్లో ట్రైల్ రన్ నిర్వహించారు. అలాగే ముఖ్యమంత్రి వాహనశ్రేణికి సంబంధించిన ట్రైల్ రన్ కూడా పూర్తయింది. హెలిపాడ్ ను మంత్రి అమర్నాథ్, అనకాపల్లి ఎంపీ బీసెట్టి వెంకట సత్యవతి, జిల్లా కలెక్టర్ రవి పటాన్ శెట్టి, ఎస్పీ మురళీకృష్ణ తదితరులు పరిశీలించారు. కాగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గురువారం ప్రత్యేక విమానంలో గన్నవరం నుంచి విశాఖపట్నం విమానాశ్రయం చేరుకుంటారు. అక్కడినుంచి హెలికాప్టర్లో కసింకోట ఎండిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెలిపాడ్ కు రానున్నారు. ఇక్కడి నుంచి ప్రత్యేక బస్సులో రోడ్డు షో నిర్వహిస్తూ సభా వేదిక వద్దకు చేరుకోనున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్ కుమార్, ఎంపిపి గొర్లి సూరిబాబు, మండల నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు

# ప్రభుత్వానికి సంక్షేమము అభివృద్ధి రెండు కళ్ళు

మొదటిపేజీ తరువాయి

దాస్. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో ఇచ్చిన మాట ప్రకారం గ్రామానికి రోడ్డు వేసిన మీదటే గ్రామంలో అడుగుపెడతానన్న మాట ప్రకారం రోడ్డు వేయడం జరిగిందని, ప్రజల ఆకాంక్షలకు సంక్షేమానికి అభివృద్ధికి ప్రథమ ప్రాధాన్యతనిస్తూ పాలన సాగిస్తున్న వైయస్సార్సీపి ప్రభుత్వానికి ప్రజలందరూ కృతజ్ఞతలు తెలియజేయాలని సూచించారు. ఊరికి రోడ్డు వేసినాకే ఈ గ్రామంలో అడుగుపెడతాను ఈ గ్రామ ప్రజలకు ఓట్లు అడుగుతాను అనిసవాల్ చేసినప్పటి నుండి కాంట్రాక్టర్లు,అధికారులను పిలిపించి,సమీక్షలు నిర్వహించి,కొద్ది రోజుల్లోనే రోడ్డు పనులు పరుగులు పెట్టించారు. సుమారు రెండు నెలల వ్యవధిలోనే రోడ్డు నిర్మాణం పూర్తి చేయించారు. బుధవారం సాయంత్రం రూ. 40 లక్షలుతో నిర్మాణం చేపట్టిన ఈ రోడ్డు నిర్మాణానికి ప్రారంభోత్సవ కార్యక్రమం చేపట్టారు. అది ఇచ్చిన మాటకు. చేసిన సవాల్ నిలబెట్టుకుని రావులవలస గ్రామ ప్రజలచే జన నీరాజలు అందుకున్నారు. ఈ రోడ్డు పనులు పరుగులు పెట్టించడం వెనకాల యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య నిరంతర పర్యవేక్షణ, కృషి ఎంతో ఉంది. అలాగే గ్రామంలో గ్రామ సచివాలయాన్ని ప్రారంభించారు. అలాగే వైయస్సార్ రాజశేఖరరెడ్డి మీద ఉన్న అభిమానంతో ఏర్పాటు చేసిన వైఎస్సార్ విగ్రహాన్ని డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆరంగి మురళీధర్ జెడ్పీటీసీ చింతు రామారావు, పిఎసిఎస్ అధ్యక్షులు పొన్నాన దాలినాయుడు, సర్పంచ్ బుల్లయ్య, మూకళ్ళ క్రిష్ణ, మద్దు క్రిష్ణ, ఎంపిటిసి పంచిరెడ్డి సత్యం, పొందర కార్పొరేషన్ చైర్మన్ రాజాపు అప్పన్న, జేసిఎస్ కన్వీనర్ సురంగి నర్సింగరావు, అటవీ శాఖ డైరెక్టర్ బొబ్బాది ఈశ్వరరావు, మండల యువజన విభాగం అధ్యక్షుడు పాగోటి గోవిందరావు, అల్లు అసిరినాయుడు, కనపల అరవింద్, తోట భార్గవ్ తో పాటు సర్పంచులు ఎంపిటీసీలు నరసన్నపేట మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆందోళనలో లోకం..?

మొదటిపేజీ తరువాయి

సహకరించాలని లేదంటే జనసేన పార్టీ అభ్యర్థికి సహకరించకూడదని నిర్ణయించినట్లు సమాచారం.లోకం మాధవి కి ఎమ్మెల్యే టిక్కెట్ ను ప్రకటించాక జనసేన పార్టీని తెలుగు దేశం పార్టీ కలుపుకుని నియోజకవర్గం లో ఎక్కడ కార్యక్రమాలు నిర్వహించలేదు. దింతో తెలుగుదేశం పార్టీ అధిష్ఠానం రీ సర్వే చేపట్టినట్లు సమాచారం.ఈ సర్వేలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జి కర్రోతు బంగారాజు కు అనుకూలంగా సర్వే రిపోర్ట్ వచ్చినట్లు తెలుస్తోంది.ఈ నేపథ్యంలో లోకం మాధవి సామాజిక వర్గం అధికంగా ఉన్న విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గంకు లోకం మాధవిని మార్చే ఆలోచనలో పార్టీ ఉన్నట్లు తెలుస్తోంది.విశాఖపట్నం దక్షిణం నియోజకవర్గంకు తెలుగుదేశం పార్టీ నుంచి ఎమ్మెల్యే టిక్కెట్ ను బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన సీతం రాజు సుధాకర్ ఆశిస్తున్నారు. సీతమ్మ రాజు సుధాకర్ స్థానంలో.. ఇప్పటికే టిక్కెట్ ప్రకటించినందున లోకం మాధవి సామాజిక వర్గం ఎక్కువగా ఉన్న విశాఖపట్నం దక్షిణం నియోజకవర్గం ను కేటాయించే ఆలోచన ఉన్నట్లు తెలుస్తోంది. లోకం మాధవికి చెందిన సాఫ్ట్ వేర్ కంపెనీ లు కూడా విశాఖపట్నం లో కూడా ఉన్నాయని ఆమె దక్షిణం నియోజకవర్గం నుంచి పోటీ చేస్తే బాగుంటుందని పార్టీ అధిష్ఠానం ఆలోచన చేస్తున్నట్లు సమాచారం.తెలుగుదేశం పార్టీ నిర్వహించిన సర్వే లో తెలుగు దేశం పార్టీ నియోజకవర్గం ఇంచార్జి కర్రోతు బంగారాజు అయితేనే గెలుపుకు అవకాశాలు ఉన్నాయని సమాచారం. లోకం మాధవి మొదటి నుంచి నియోజకవర్గంలో అనేక కార్యక్రమాలు చేపట్టారు. నెల్లిమర్ల నియోజకవర్గం లో ఇప్పటివరకు పరిచయాలు ఎక్కువగా ఉన్నాయి.విశాఖపట్నం దక్షిణం నియోజకవర్గం కు మార్చితే పరిస్థితి ఎలా ఉంటుందో అని లోకం మాధవి ఆందోళన లో ఉన్నట్లు సమాచారం. మరీ అధిష్ఠానం లోకం మాధవిని నెల్లిమర్ల నుంచి పోటీ చేయిస్తారా..? లేక విశాఖపట్నం దక్షిణం నియోజకవర్గం నుంచి పోటీ చేస్తారా..? అన్నది తెలియాల్సి ఉంది

## రావికమతం లో ఆకట్టుకున్న ఎడ్లబండ్ల పోటీలు

రావికమతం మార్చి 6 మేజర్ న్యూస్ : మండల కేంద్ర భక్తాంజనేయ27 వ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం నిర్వహించిన ఎడ్ల బండ్ల పోటీలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. రావికమతం హైస్కూల్ గ్రౌండ్లో నిర్వహించిన ఈ పోటీలలో జిల్లాలో నలు మూలల నుంచి 15 బండ్లను యజమానులు ఇక్కడకు తీసుకొచ్చారు. గ్రౌండ్లో మూడు రౌండ్లు పరిగెత్తిన సమయం ప్రాతిపదికన విజేతలను నిర్ణయించారు. మొదటి ప్రైజ్ వి. మోహన్ కు చెందిన ఎడ్ల బండి కైవసం చేసుకోగా ఆ తర్వాత స్థానంలో హర్షవర్ధన్, రాజేష్, నూకరాజు, దుర్గాప్రసాద్, వరహాలు బాబు లకు చెందిన ఎడ్ల బళ్ళు నిలిచాయి. వీరికి వరుసగా రూ. 15వేలు, 12 వేలు,8 వేలు,6 వేలు, 4 వేలు,3 వేలు రూపాయల నగదు బహుమతి ఉత్సవ కమిటీ గెంజి మోది నాయుడు, ఎంపిటిసి గెంజి. సూర్యనారాయణ, గెంజి నాగేశ్వరరావు తదితరులు విజేతలకు బహుమతులు అందజేశారు. ఉత్సవ సందర్భంగా భారీ స్థాయిలో బాణాసంచా సామాగ్రి ని కాల్చారు.. భక్తాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు

## ఇన్నాళ్లకు గుర్తొచ్చింది..హెచ్చరిక బోర్డు'!

మొదటిపేజీ తరువాయి

చూస్తుంటే అసలు అది ఎప్పుడు అందుబాటులోకి వస్తుందో తెలియని స్థితిలో అధికారులున్నారంటూ సందర్శకులు విమర్శిస్తున్నారు. తొలుత మాక్ డ్రిల్ అన్నారు..ఆ తర్వాత గత నెల 26వ తేదీ నుంచి సందర్శకుల్ని అనుమతిస్తామని అప్పట్లో ప్రకటించారు. ఇప్పుడు మళ్లీ వాతావరణంపై ఆధారపడాలంటున్నారు. అసలింతకీ ఈ బ్రిడ్జికేమైందబ్బా అనుకుంటూ జనం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ఐదేళ్లలో సీఎం జగన్ చేసిందేమీ లేదు

మొదటిపేజీ తరువాయి

నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో గంటా మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన తరువాత చేయాల్సిన పనుల గురించి ఎలక్షన్ త్వరలో ఉందనగా 'విజన్ విశాఖ' పేరిట చెప్పడం ఏమిటంటూ ప్రశ్నించారు. దీనిబట్టి గత ఐదేళ్లలో జగన్ ఏం చేయలేదని అర్థమవుతుందన్నారు. విశాఖ ప్రజలకు ఏ పార్టీ కావాలో తెలుసని, అందుకనే విజయమ్మ పోటీ చేసినప్పుడు ఘోరంగా ఓడిపోయారని గుర్తు చేశారు. 2019లో ఒక్క చాన్స్ అంటే ప్రజలు నమ్మారని, మోసం చేయడంతో మొన్న ఎమ్మెల్సీ ఎన్నికలలో నాలుగు దిక్కులు స్థానం లేకుండా చేశారన్నారు.గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీలో కూడా విశాఖ ప్రజలు టీడీపీని గెలిపించారని గుర్తు చేశారు. డబ్బులు విచ్చలవిడిగా ఖర్చు చేసి ప్రలోభాలు పెట్టిన చిరంజీవికే పట్టం కట్టారన్నారు. బస్సు షెల్టర్, ఫ్లోటింగ్ బ్రిడ్జి నిర్మాణాలు కూడా సరిగా చేయలేకపోయారని విమర్శించారు. ఒక్క ఇన్స్టిట్యూట్ కూడా ఏర్పాటు కాలేదన్నారు. కానీ, ఈ ఐదేళ్లలో పదిహేను హెలిపెడ్లు ఏర్పాటు చేశారన్నారు. మద్యపాన నిషేధం, రైల్వే జోన్, ప్రత్యేక హోదా వంటి వాటిపై ప్రశ్నలు నిలదీస్తారనే భయంతోనే హెలీకాప్టర్లో సీఎం చక్కర్లు కొడుతున్నారన్నారు. వచ్చే ఎన్నికల తరువాత విశాఖలో ఉంటానని జగన్మోహన్ రెడ్డి కలలు కంటున్నారని గంటా విమర్శించారు. 2014-19 మధ్య ఐఐఎమ్, ఐఐపీఈ, ఐస్సార్, నిట్ ఏర్పాటు జరిగిందన్నారు. ఈ ఐదేళ్లలో మీరు ఒకట్కైనా విద్యాసంస్థ ఏర్పాటు చేశారా? అంటూ గంటా ప్రశ్నించారు.

## 8న మాంసం దుకాణాలకు సెలవు

మొదటిపేజీ తరువాయి

సందర్భంగా నగర పరిధిలో మాంసం, చికెన్, చేపలు దుకాణదారులు ఈనెల 8వ తేదీ శుక్రవారం దుకాణాలు తెరవరాదని తెలిపారు. శివరాత్రి రోజున మాంసం, చేపలు అమ్మిన ఎడల చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు దుకాణాలను సీజ్ చేస్తామని తెలిపారు.

## మద్యం మత్తులో యువత ఏమవుతుందో భవిత !

మొదటిపేజీ తరువాయి

సహకారాన్ని మద్యం ప్రియులకు అందిస్తున్నాయి. మద్యం అలవాటు, వాడకం రాష్ట్రంలో ఎక్కువైందని అనేక నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఆర్థికంగా, సామాజికంగా, ఆరోగ్యపరంగా నష్టాన్ని చేకూరుస్తున్న మద్యాన్ని కంట్రోల్ చేయడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి. ప్రధాన ఆదాయ వనరు మద్యాన్ని మార్చుకున్నప్రభుత్వాలు. దేవతలు సురాపానం చేస్తుంటారని, మనుషులు తెగతాగడం తప్పు. పైన వాళ్లెంత తాగినా చావరు. ఇక్కడ తాగుడే లోకమైన వారెవరూ బతికి చావరు. ఈ చేదు నిజాన్ని గమనిస్తే మంచిదేమో..? కాగా.. తాగితే తప్పులేదు గానీ, వాగితేనే తప్పంటాడు ఓ ప్రబుద్ధుడు తాగొద్దనే చెబుతున్నాము, కానీ తాగకుండా చేయలేకపోతున్నామని ప్రకటిస్తున్నాడో ఓ రాజకీయ ప్రముఖుడు, ఇలాంటి ఉదంతాలు వినడానికి జనం అలవాటు పడిపోయేలా వర్ధిల్లుతున్న విచ్చలవిడి మద్యానికి జావగారి పోతూ ప్రత్యక్ష సాక్షులుగా కనబడుతున్నారు. మంచినీళ్లు దొరకని గ్రామాలున్నా మద్యం లేని ప్రాంతాలు లేవనేది ప్రభుత్వాల పాలనకు రుజువుగా నిలుస్తోంది. అధికారంలోనికి వస్తే మద్యపాన నిషేధం ఉంటుందని ఎన్నికలకు ముందు అనేక బహిరంగ సభలలో ఉదరగొట్టిన నాయకులు అధికారంలోకి వచ్చాక ప్రభుత్వవాలే మద్యం వ్యాపారం చేయడం మొదలుపెట్టి మద్యం దుకాణాలు, బార్లు, సంఖ్యను తగ్గించినట్లు లెక్కల్లో చూపుతూ ఎక్కడికక్కడ బెల్టు షాపులు జాతరకు తెరలేపారు. ముఖ్యంగా రెండు వేలు జనాభా లేని గ్రామాలలో బెల్టు షాపులు జోరందు కుంటున్నాయంటే ఇదంతా ప్రభుత్వ పుణ్యమే. సర్కారుకు ఆదాయ వనరు. మద్యమేనని, కనుకనే మద్యాన్ని నిషేధిస్తే రాబడి మాటేమిటని మరికొందరు నేతలు, ప్రజలతోనే ప్రశ్నింపజేస్తున్నారు. మద్యాన్ని ఏరులై పారించి ప్రజా ఆరోగ్యాన్ని కొల్లగొడుతూ ఆదాయం కోసమే ప్రభుత్వాలు పనిచేస్తున్నాయి. సంపూర్ణ మద్యనిషేద అమలు చేయవలసిన ప్రజా ప్రభుత్వాలు సందు దొరికినప్పుడల్లా రేట్లు పెంచేస్తూ, క్రొత్త, క్రొత్త బ్రాండ్లతో మద్యం అమ్మకాలు కొనసాగిస్తూ ఆదాయం పెంచుకునే పనిలో ఉన్నాయి. కార్మికులు, శ్రామికులు, త్రాగుడుకు బానిసలైన ఒళ్లు గుల్లచేసుకొని, వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. మహిళల పొదుపుమొత్తాన్ని త్రాగుడకే ధారపోస్తున్న భర్తలు, కొడుకులు సాక్షిగా పల్లెలు మత్తులో తూలుతున్నాయి. ఉపాధి అవకాశాలు లేక యువకులు ఇదే మద్యానికి అలవాటు పడిపోయి మత్తుకు బానిస లౌతున్నారు. ఎరవేసి చేపలు పట్టడంలో రాటుతేలిన నేతలు ఎన్నికలప్పుడు జనానికి త్రాగుడు పోస్తున్నారు. ఇలా ప్రజారోగ్యానికి తూట్లు పొడుస్తే నేమి సామాజిక విలువల విచ్చిన్నానికి బాటలు పరిస్తేనేమి ప్రభుత్వాల పనితీరు బేష్ మరి.!

# జగనన్న ఆరోగ్య సురక్ష- బలహీన వర్గాల ఆరోగ్య రక్ష

నర్సీపట్నం, మార్చి 6, మేజర్ న్యూస్ : జగనన్న ఆరోగ్య సురక్ష పథకం పేద ప్రజల ఆరోగ్యానికి సంజీవిని వంటిదని 16వ వార్డు కౌన్సిలర్ వీరమాచినేని జగదీశ్వరి అన్నారు. బుధవారం16వ వార్డులోని శారద నగర్ శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఆవరణలో జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మున్సిపల్ కమిషనర్ పూడి రవిబాబు మాట్లాడుతూ, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టారన్నారు. పేద, మధ్యతరగతి వర్గాల ప్రజలకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కౌన్సిలర్ జగదీశ్వరి మాట్లాడుతూ, పేద ప్రజల సంజీవిని అయిన ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా నర్సీపట్నం మున్సిపాలిటీలో ఇప్పటికే వేలమంది ఆరోగ్య సేవలు పొందారన్నారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఎన్ని లక్షల ఖర్చు అయినా పేద ప్రజలు ఉచితంగా చికిత్స చేయించుకునే విధంగా ముఖ్యమంత్రి రూపకల్పన చేశారన్నారు. బెంగళూరు చెన్నై మొదలగు నగరాలలో కూడా మన ప్రభుత్వం పేదలకు ఆరోగ్యశ్రీ అందుబాటులో ఉంచిందన్నారు . అంతేకాక కిడ్నీ,



తలసేమియా, తదితర దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు ప్రతినెల రూ.10 వేలు అందిస్తున్నారన్నారు. అనంతరం శిబిరంలో వైద్యులు రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యురాలు అనూష మాధురి, ఎం పి హెచ్ ఎస్ నారాయణమ్మ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సబ్ జూనియర్ బాక్సింగ్ టోర్నమెంట్‌లో నర్సీపట్నంకు రెండు కాంస్య పతకాలు



నర్సీపట్నం, మార్చి 6, మేజర్ న్యూస్ : ఈనెల ఒకటి నుండి మూడు వరకు విశాఖలోని గోపాలపట్నంలో జరిగిన సబ్ జూనియర్ బాక్సింగ్ టోర్నమెంట్ లో నర్సీపట్నం కు చెందిన ఇద్దరు క్రీడాకారిణులు కాంస్య పతకాలు సాధించారని శాప్ కోచ్ అబ్బు తెలిపారు. కే శరణ్య 45 కిలోల విభాగంలోనూ, కే హర్షిత 64 కిలోల విభాగంలోనూ పతకాలు సాధించారని ఆయన తెలిపారు. పతకాలు సాధించిన క్రీడాకారిణులకు ద్రోణాచార్య అవార్డు గ్రహీత ఐ వెంకటేశ్వరరావు, ఏపీ బాక్సింగ్ కార్యదర్శి లక్ష్మణదేవ్, అనకాపల్లి జిల్లా కార్యదర్శి శ్రీనివాసరావు పతకాలు అందజేశారు. కాగా విజేతలను నింజాస్ అకాడమీ చైర్మన్ వెలగా నారాయణరావు, సీనియర్ కోచ్ యర్రా శేఖర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఖేలో ఇండియా కోచ్ రెహ్మాన్, ఎన్ ఐ ఎస్ కోచ్ అరుణ తదితరులు పాల్గొన్నారు.

## జలాశయంలో కాలుజారి పడి వ్యక్తి మృతి



దేవరాపల్లి, ఫిబ్రవరి 6 మేజర్ న్యూస్ : మండలంలోని రైవాడ జలాశయంలో ప్రమాదవశాత్తు కాలుజారి పడిపోయిన సంఘటనలో దేవరాపల్లికి చెందిన దీవి సత్తిబాబు (48) మృత్యువాత పడ్డాడు. రైవాడ జలాశయం వద్దకు కాలకృత్యాలు తీర్చుకోవడం కోసం వెళ్లిన వ్యక్తి ప్రమాదవశాత్తు కాలుజారి నీట మునిగి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుని భార్య లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు దేవరాపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అనకాపల్లి ఆసుపత్రికి తరలించారు.

## విశాఖలో ముఖ్యమంత్రి జగన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన చిక్కాల



పాయకరావుపేట మార్చ్ 6 మేజర్ న్యూస్.వైజాగ్ పర్యటనలో భాగంగా రాజాం సిట్టింగ్ ఎమ్మెల్యే, పాయకరావుపేట వైసిపి అభ్యర్థి కంబాల జోగులతో చిక్కాల రామారావు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ మేరకు చిక్కాల పూల బొకే శాలువాతో ముఖ్యమంత్రిని ఘనంగా సత్కరించి సాదర స్వాగతం పలికారు.ఈ సందర్భంగా చిక్కాలతో జగన్మోహన్ రెడ్డి నియోజకవర్గ పరిస్థితుల పై కొంత సమయం చర్చించారు.మండలంలోని అసమ్మతులను సైతం ఒక తాటి పైకి తీసుకొచ్చిన చిక్కాలను ప్రత్యేకంగా అభినందించారు.తాను నిర్ణయించిన అభ్యర్థికి,అధిష్టానం ఆదేశాలు గౌరవించి పార్టీ పట్ల నిబద్ధతతో కంబాల జోగులకు వెన్ను దన్నుగా నిలిచి నియోజకవర్గంలో పరిచయ కార్యక్రమాలు, ప్రచారాలతో అభ్యర్థి గెలుపుకు బాటలు వేస్తున్న చిక్కాల పట్ల హర్షం వ్యక్తం చేశారు.సర్వేల ప్రకారం పాయకరావుపేట నియోజకవర్గం ముందంజలో ఉందని వైసిపి గెలుపే ప్రధాన లక్ష్యంగా కీలక పాత్ర పోషిస్తున్న చిక్కాలకు భవిష్యత్తులో మరింత ప్రాధాన్యత కల్పించనున్నట్లు జగన్మోహన్ రెడ్డి తెలిపినట్లు నాయకులు పేర్కొన్నారు.

## మహాశివరాత్రి సందర్భంగా నర్సీపట్నం డిపో నుండి 50 ప్రత్యేక బస్సులు




నర్సీపట్నం, మార్చి 6, మేజర్ న్యూస్ : మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా నర్సీపట్నం ఆర్టీసీ డిపో నుండి కళ్యాణపులోవ, దార మట్టం పుణ్యక్షేత్రాలకు 50 ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్టు నర్సీపట్నం ఆర్టీసీ డిపో మేనేజర్ ఎం ఎస్ ఎస్ ధీరజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రత్యేక బస్సులు నర్సీపట్నం నుండి కళ్యాణపులోవ, కొత్తకోట, దొండపూడి, రావికమతం, కొంతలం, కసిరెడ్డి పాలెం గ్రామాల నుండి కళ్యాణపులోవకు బస్సులు నడుపుతామన్నారు. అదేవిధంగా నర్సీపట్నం నుండి దారమట్టం, గొలుగొండ , కేడీపేట, కంఠారం ప్రాంతాల నుండి దారమట్టం కు ప్రత్యేక బస్సులు నడుపుతామన్నారు. ఈ ప్రత్యేక బస్సులలో ఎటువంటి అదనపు చార్జీలు లేకుండా సాధారణ చార్జీలు మాత్రమే వసూలు చేస్తామన్నారు. భక్తుల రద్దీని బట్టి మరిన్ని అదనపు బస్సులు ఏర్పాటు చేస్తామని, భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన తెలిపారు.

## ఇంటి రిజిస్ట్రేషన్ పత్రాలు పంపిణీ డిప్యూటీ సీఎం బూడి



దేవరాపల్లి, ఫిబ్రవరి 6 మేజర్ న్యూస్ : జగనన్న లే అవుట్లలో ఇంటి పట్టాలు పొందిన లబ్ధిదారులకు రూపాయి ఖర్చు లేకుండా రిజిస్ట్రేషన్ చేసి సర్వహక్కుల కల్పిస్తున్నట్లు డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు తెలిపారు. రిజిస్ట్రేషన్ పూర్తయిన పట్టాలను లబ్ధిదారులకు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం హయాంలోనైనా అందించిన ఇంటి స్థలాలకు లబ్ధిదారుల పేరున రిజిస్టర్ చేసిన దాఖలాలు లేవని తెలిపారు. మండలంలోని అప్పలరాజుపురం, తారువ గ్రామాలలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో పట్టాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఉపముఖ్యమంత్రి పాల్గొని పలువురికి ఇంటి స్థల హక్కు పత్రాలను పంపిణీ చేసారు. తారువలో 10 మందికి, అప్పలరాజుపురం 31 మందికి మంజూరు అయినట్లు సంబంధిత అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో చీడికాడ జెడ్పీటీసీ లాలం శారదా జానకి రామ్, ఎంపీపీ కూరచ జయమ్మ , దేవరాపల్లి ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి భాస్కరరావు రెండు మండలాల రెవెన్యూ అధికారులు స్థానిక నాయకులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## కళ్యాణపు లోవ ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేందుకు చర్యలు తీసుకోండి



రావికమతం మార్చి 6 మేజర్ న్యూస్ : మండలంలో చీమలపాడు పంచాయతి కళ్యాణపు లోవ పోతురాజు బాబు ఆలయ ఉత్సవాలు లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా తగిన జాగ్రత్త తీసుకోవాలని అనకాపల్లి జిల్లా ఎస్పీ కేవీ మురళీకృష్ణ ఆదేశించారు. బుధవారం ఆయన ఉత్సవాలు జరిగే ఆలయ పరిసరాలను, భక్తులు స్నానమాచరించే రిజర్వాయర్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏటా ఉత్సవాలకు మూడు లక్షలకు పైగా భక్తులు తరలి వస్తారని గత రికార్డులు తెలియజేస్తున్నాయన్నారు. ఈ దృష్ట్యా బందోబస్తు కోసం 350 మంది సిబ్బందిని నియమించడం పూర్తయిందన్నారు. లక్షలాదిమంది భక్తులు తరలివస్తున్నందున ట్రాఫిక్ అంతరాయం లేకుండా జాగ్రత్త వహించాలని, స్నానాలు చేసే భక్తులు ప్రమాదాలకు లోను కాకుండా పర్యవేక్షించాలని సూచించారు. క్యూ లైన్ లో తొక్కిసలాట జరగకుండా విశాలమైన క్యూలైన్లు ఏర్పాటుకు ఎండోమెంట్ శాఖ కు సూచనలు జారీ చేయాలని తెలిపారు. ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలు కు తావు లేకుండా వాహనాలను క్రమబద్దీకరించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట సీఐ అప్పలనాయుడు, ఎస్సై లక్ష్మణరావు , చీమలపాడు సర్పంచ్ గంగరాజు తదితరులు పాల్గొన్నారు

## ఆనందపురం పోలీస్ స్టేషన్లో స్పందన కార్యక్రమం

ఆనందపురంమార్చ్ 6 మేజర్ న్యూస్ , విశాఖ జిల్లా పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ఆనందపురం పోలీస్ స్టేషన్లో స్పందన కార్యక్రమం నిర్వహించారుఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఏ డి సి పి వెంకట్రావు పాల్గొని ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు నిర్వహించారుఈ కార్యక్రమంలో 13 అర్జీలు వచ్చినట్లు పోలీసులు తెలిపారు, వీటిని విశాఖ పోలీస్ కమిషనర్ రేట్ కు అందించి తద్వారా కలెక్టర్ గారి ద్వారా మండల రెవెన్యూ కార్యాలకు పంపిస్తారని తద్వారా సమస్యలను పరిష్కారం చేస్తామన్నారుకార్యక్రమంలో సీఐ తిరుపతిరావు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## సామాజిక భవనం నిర్మాణానికి శంకుస్థాపన.



పాయకరావుపేట మార్చ్ 6 మేజర్ న్యూస్:మండలంలోని మంగవరం గ్రామంలో రూ.25 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సామాజిక భవనానికి బుధవారం అనకాపల్లి ఎంపీ బీశెట్టి సత్యవతి, పాయకరావుపేట ఎమ్మెల్యే మరియు రాజ్యసభ సభ్యులు గొల్ల బాబూరావు,రాజాం సిట్టింగ్ ఎమ్మెల్యే పాయకరావుపేట నియోజకవర్గం ఇంచార్జ్ కంబాల జోగులు,జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్,వైకాపా మండల అధ్యక్షుడు చిక్కాల రామారావు,జిల్లా ప్రచార కమిటీ విభాగం అధ్యక్షుడు దగ్గుపల్లి సాయిబాబా కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో పాయకరావుపేట ఉప సర్పంచ్ జగతా శ్రీను,మంగవరం గ్రామ సర్పంచ్ వంగలపూడి సరస్వతి రామారావు,ఎంపీటీసీ గూటూరు రామ గోవిందు,పిఏసిఎస్ చైర్మన్ దేవవరపు రాజేష్ కన్నా,కోనే పుత్రరావు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

17వ సూర్య
పార్వతీపురం

# రైతుల ఖాతాలలో ఇన్పుట్ సబ్సిడీ జమ

పార్వతీపురం, మార్చి 6: ఖరీఫ్ 2023 వర్షాభావం మరియు డిశంబరు నెలలో సంబంధించిన మిచాంగ్ తుఫానుకు జిల్లాలో పంటనష్టపోయిన 259 మంది రైతులకు 14.75 లక్షల రూపాయలు పరిహారం చెక్కును ఇంచార్జి జాయింటు కలెక్టరు సి.విష్ణుచరణ్ అందజేసారు. ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి క్యాంపుకార్యాలయంనుండి నిర్వహించిన ఖరీఫ్ 2023 వర్షాభావం మరియు డిశంబరు నెలలో సంబంధించిన మిచాంగ్ తుఫానుకు నష్టపోయిన రైతులకు ఇన్పుట్ సబ్సిడీ పంపిణీ కార్యక్రమం ద్వారా బటన్ నొక్కి నేరుగా రైతుల ఖాతాలలోనికి డబ్బులు పంపించారు. ఈ కార్యక్రమానికి కలెక్టరు కార్యాలయ సమావేశమందిరంనుండి ఇంచార్జి జాయింటు కలెక్టరు సి. విష్ణుచరణ్, రైతులు వర్చువల్ గా పాల్గొన్నారు. జిల్లాలో 60 గ్రామాలకు చెందిన 259 మంది రైతులు 88.77 హెక్టార్లలో వారు పండించిన వరి, మొక్కజొన్న,రాగి పంటలు నష్టపోయినందుకు ప్రభుత్వం ఇన్పుట్ సబ్సిడీగా 14.75 లక్షల రూపాయలు పొందారు.

పార్వతీపురం నియోజకవర్గంలో 3 గ్రామాలకు చెందిన 22 మంది రైతులు 5.83 హెక్టార్లలో పంటలు నష్టపోయినందుకు ప్రభుత్వం ఇన్పుట్ సబ్సిడీగా 0.991 లక్షల రూపాయలు అందజేయగా వారిలో కురుపాం నియోజగవర్గంలో 7 గ్రామాలకు చెందిన 20 మంది రైతులు 7.437 హెక్టార్లలో పంటలు నష్టపోయినందుకు ప్రభుత్వం ఇన్పుట్ సబ్సిడీగా 1.264 లక్షల రూపాయలు, సాలూరు నియోజగవర్గంలో 49 గ్రామాలకు చెందిన 216 మంది రైతులు 75 హెక్టార్లలో పంటలు నష్టపోయినందుకు ప్రభుత్వం ఇన్పుట్ సబ్సిడీగా 12.43 లక్షల రూపాయలు, పాలకొండ నియోజగవర్గంలో




1 గ్రామానికి చెందిన మంది రైతు 0.408 హెక్టార్లలో పంటలు నష్టపోయినందుకు ప్రభుత్వం ఇన్పుట్ సబ్సిడీగా 0.069 లక్షల రూపాయలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంచార్జి జిల్లావ్యవసాయఅధికారి ఎ. నిర్మల గౌరి, గ్రామ వ్యవసాయ సహాయకులు,రైతులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పంట నష్టపోయిన రైతులకు సకాలంలో పరిహారం నేరుగా తమ ఖాతాలలోనికే అందించడం చాలా సంతోషంగా ఉందని, రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు కావలసిన విత్తనాలు, ఎరువులు, రుగుమందులు, రైతు భరోసా, పంటనమోదు తదితర సమస్త సేవలు ప్రభుత్వం రైతు ముంగిటకే అందిస్తున్నదని రైతులు సంతోషం వ్యక్తం చేసారు.

## పార్టీ ఆదేశిస్తే పోటీకి సై

### కాంగ్రెస్ పట్ల ప్రజల్లో విశ్వాసం ఉంది

పార్వతిపురం రూరల్ మార్చి 6(మేజర్ న్యూస్): పార్టీ అధిష్టానం ఆదేశిస్తే మన్యం జిల్లాలోని పార్వతీపురంనియోజకవర్గంలో పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని పి. మోహన్ రావు స్పష్టం చేశారు. పట్టణంలోని ప్రైవేటు ఫంక్షన్ హాల్లో ఎందుకు సంబంధించి బుధవారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు కాంగ్రెస్ పార్టీకి ఎప్పటినుంచో అవినాభా సంబంధం ఉందని కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో విశ్వాసం పోలేదని అన్నారు. ప్రస్తుతం వైసీపీ పాలన చూసి రాష్ట్ర ప్రజలు విసగు చెందాలని అలాగే చంద్రబాబు నాయకత్వంపై ప్రజల్లో నమ్మకం లేదని తెలిపారు. హై కమాండ్ ఆదేశిస్తే విజయవంతుడైన తాను నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని వ్యక్తిగత విషయానికొస్తే దళిత మోర్చా నాయకుడిగా గతంలో పనిచేసే ఎన్నో పోరాటాలు చేశానని ఈ సందర్భంగా మోహన్ రావు తెలిపారు. యూత్ కాంగ్రెస్ లో ఉంటూ పార్టీకి విశేష సేవలు అందించాలని, తనకు అవకాశం ఇస్తే పోటీ చేసి ప్రత్యర్థులకు ముచ్చుమటలు పట్టిస్తానని తెలిపారు. ఇదేమైనా రాష్ట్రంలో అంతిమ దశలో కాంగ్రెస్ పార్టీ ఉందన్న విమర్శలు నడుమ నేనున్నానంటూ మోహన్ రావు పోటీ చేసేందుకు తెరపైకి రావడం ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో చర్చినీయంగా మారింది. గెలుపోవటమేలు పక్కన పెడితే బలమైన ప్రత్యర్థి నువ్వు ఎదుర్కోవడానికి ఆత్మ ధైర్యంతో మోహన్ రావు నడుంబించడం గమనహరం.

## స్ట్రాంగ్ రూంను పరిశీలించిన పిఓ



సాలూరు/పార్వతీపురం, మార్చి 6 : సాలూరు నియోజకవర్గం ఎన్నికల దృష్ట్యా స్ట్రాంగ్ రూం ఏర్పాట్లను పార్వతీపురం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి మరియు సాలూరు రిటర్నింగ్ అధికారి సి విష్ణు చరణ్ బుధవారం పరిశీలించారు. సాలూరు డిగ్రీ కళాశాలలో స్ట్రాంగ్ రూం, రిటర్నింగ్ అధికారి రూం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. స్ట్రాంగ్ రూం కు అవసరమగు సిసి కెమెరాలు, ఇతర ఏర్పాట్లను చేయాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్నికలకు సంబంధించి అన్ని అంశాల్లో స్పష్టత ఉండాలని, ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకు ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఆనంద కుమార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## క్రాస్ ప్రోగ్రామ్ సద్వినిగం చేసుకోవాలి



పార్వతిపురం రూరల్ మార్చి 6 ( మేజర్ న్యూస్): వేసి కాలంలో ప్రభుత్వం చేపట్టి క్రాస్ ప్రోగ్రామ్ను సద్వినియోగం చేసుకోవాలని ఎక్కడ నీటి ఎద్దడి లేకుండా చేతి బోర్లు మరమ్మతులు చేసి రక్షిత మంచినీటి పథకాలను శుభ్రం చేయాలని ఎంపీడీవో జావేద్ అన్నారు. ఇందుకు సంబంధించి 45 రోజులు పాటు జరిగాయి .ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యక్రమంలో జెండాపై ప్రారంభించారు. 15వ ఆర్థిక సంఘం నుంచి అవసరమైన నిధులను ఈ క్రాస్ ప్రోగ్రాం కోసం కేటాయించడం జరుగుతుందని నాణ్యత ప్రమాణాలు పరిగణలోకి తీసుకొని ప్రజలకు నీటి ఎద్దడి లేకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని సూచించారు . ఆయనతోపాటు ఈఓపిఆర్డి ఆర్డబ్ల్యూఎస్ అధికారులు పాల్గొన్నారు.

## నాణ్యత ప్రమాణాలు ముఖ్యం




పార్వతిపురం రూరల్ మార్చి 6 (మేజర్ న్యూస్): గ్రామ పంచాయతీల విషయానికొస్తే కొనుగోలు చేస్తున్న ప్రతి వస్తువు కూడా నాణ్యత ప్రమాణాలు పాటించాలని అప్పుడే మన్నికలో ఎక్కువ కాలం ఉంటుందని జిల్లా పంచాయతీరాజ్ అధికారి బి.సత్యనారాయణ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ సర్పంచులు కార్యదర్శిలకు వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సౌజన్యంతో బిఐఎస్ పై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని కొనుగోలు చేస్తున్న ప్రతి వస్తువుపై తగిన బిల్లుతో పాటు నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు నకిలీ కల్తీ వస్తువులను ఉపయోగించకూడదని దీనివల్ల ప్రభుత్వ ధనం వృధా అవుతుందన్నారు ఇప్పటికే 15 మండలాల సర్పంచులు కార్యదర్శులకు అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్సీ తో పాటు డిఐఎస్జెడి సుజాత పార్వతిపురం డి పి ఆర్ సి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బిపిఎం దేవుడుతోపాటు డిఆర్పి గణపతి పాల్గొన్నారు.

## ఆరోగ్య సర్వే కీలకం... డి ఎం ఓ



పార్వతిపురం రూరల్ మార్చి 6 (మేజర్ న్యూస్): క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు ఆరోగ్య సిబ్బంది ప్రజల ఆరోగ్యంపై సర్వే నిర్వహించాలని ,ఆ నివేదికను సిద్ధంగా ఉంచుకోవాలని జిల్లా మలేరియా అధికారి టి జగన్ మోహన్ రావు అన్నారు. స్థానిక మలేరియా కార్యాలయంలో ఆయన తన సిబ్బంది మలేరియా టెక్నికల్ ,అసిస్టెంట్లు, క్షేత్రస్థాయి ల్యాబ్ సిబ్బందితో సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోగాల పట్ల ప్రజల అవగాహన కల్పిస్తూ శాఖ పరంగా ప్రత్యేక శ్రద్ధ చూపుతూ సర్వే చేపట్టాలని అప్పుడే వ్యాధులను నియంత్రించగలమన్నారు మలేరియా ప్రభావిత గ్రామాల్లో ముందుగానే పరిగణలోకి తీసుకొని వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎప్పటికప్పుడు దోమల ప్రజలు పడకుండా వారిలో చైతన్యం తీసుకురావాలన్నారు. ముఖ్యంగా ప్రభుత్వం పంపిణీ చేస్తున్న దోమతెరలను వినియోగించేలా ప్రజలకు సూచనలు ఇవ్వాలని ,అలాగే మురికి నీరు గృహ సముదాయంలో లేకుండా చూడాలని అన్నారు.

## డంపింగ్ యార్డ్ తరలించాలి బాధితులను ఆదుకోవాలి...

### తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ బోనెల



పార్వతిపురం రూరల్ మార్చి 6 (మేజర్ న్యూస్): పట్టణ శివారుల గల డంపింగ్ యార్డ్ లను తక్షణమే తరలించాలని దీనివల్ల సమీపంలో ఉన్న గోపు సాగరంలో నీరు కలుస్తమై చేపలు మృత్యువాత పడుతున్నారని దీని మూలంగా మత్స్యకారి కుటుంబాలు ఆర్థికంగా నష్టపోతున్నారని తెదేపా నియోజకవర్గ ఇన్చార్జి బోనాల విజయ్ చంద్ర ఆవేదన వ్యక్తం చేశారు. గోప్సాగరంలో నీరు కలుస్తాం కావడం వల్ల మృతి చెందిన చేపలను బుధవారం అయినా పరిశీలించారు. కేవలం అధికార పార్టీ నాయకుల నిర్లక్ష్యం, అధికార యంత్రం మొండి వైఖరి మూలంగానే మత్స్యకార కుటుంబాలు నష్టపోతున్నాయని తీవ్రంగా ఆరోపించారు. డంపింగ్ యార్డ్ తరలించేందుకు ఎమ్మెల్యేకు చిత్తశుద్ధి లేదని కేవలం రాజకీయ లబ్ధి కోసమే అసత్య హామీలు ఇచ్చి పబ్బం గడుపుకుంటున్నారని మండిపడ్డారు. జరుగుతున్న నష్టం పై మత్స్యకార, రజిక ,రైతు కుటుంబాలను అధికార పార్టీ ఆదుకోవాలని ఏ సమాధానం చెప్పి ప్రజలను ఆదుకుంటారో ఎమ్మెల్యే బహిరంగంగా చెప్పాలని సవాల్ విసిరారు. పూర్వం 90 సెంటర్లో ఉన్న డంపింగ్ యార్డ్ నేడు 6 ఎకరాలకు విస్తరించిందని కేవలం చెరువు గర్భంలో చెత్తను తెచ్చి వేయడం మూలంగానే నీరు కలుస్తామని నష్టం వాటిల్లిందని ఆయన అన్నారు. పార్టీ పరంగా మత్స్యకారు కుటుంబాలను ఆదుకుంటామని తనవంతుగా కొంత నగదును మత్స్యకారి కుటుంబాలకు విజయచంద్ర అందించారు. ఈ పర్యటనలో ఆ పార్టీ పట్టణ అధ్యక్షులతో పాటు కీలక నాయకులు సీతారాం మజ్జి వెంకటేశు కౌన్సిలర్ నారాయణరావు కార్యకర్తలు ఉన్నారు.

## శివాలయం ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్యే సంబగివెంకట చిన్నప్ప నాయుడు

రామభద్రపురం సూర్య న్యూస్ మండల పరిధిలో కొత్తరేగ గ్రామంలో ఉమామహేశ్వర ఆలయ ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్యేసబంగి వెంకట చిన్నప్పలనాయుడు పాల్గొన్నారు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థం అందించారు ఘనంగా శివాలయం ప్రతిష్ట కొత్తరేగ గ్రామ ప్రజల సహకారంతో ఆలయాన్ని 80లక్షల రూపాయలతో ఉమామహేశ్వరలయాన్ని ప్రతిష్ఠించారు ఈ ప్రతిష్ట కార్యక్రమంలో సీనియర్ పురోహితులు ఆపోలు ఉమామహే శర్మ ఆధ్వర్యంలో విగ్నేశ్వర పూజ గోమాత పూజ సూర్య నమస్కారం పూజ ఓమాలు ప్రత్యేకంగా నిర్వహించరు

# సచివాలయ భవనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే,

శృంగవరపుకోట:మండలంలోని వీరనారాయణ పట్టణములోని సీతమ్మ పేటలలో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాలను ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు బుధవారం ప్రారంభించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాపూజీ కలలుగన్న గ్రామస్వరాజ్య స్థాపనకు కట్టుబడి పని చేస్తున్న సీఎం భారతదేశంలో జగనన్న మాత్రమే అని అంతకుముందు ఎన్నో ప్రభుత్వాలు మనం అందరం చూసాము కాని ఎప్పుడు జరగని అభివృద్ధి, గ్రామాల్లో సుస్థిరపాలన అందించేదుకు పల్లె ప్రజలకు ప్రభుత్వ సేవలు గ్రామాల్లో అందించెందుకు ఏర్పాట్లు ఎవరు చెయ్యలేదని కేవలం ఆంధ్రప్రదేశ్ లో సీఎం జగన్ వల్ల మాత్రమే సాధ్యమైందని దానికీ నిదర్శనం సచివాలయ వ్యయస్థేనన్నారు. వాలంటీర్ వ్యవస్థ ద్వార అవినీతికి ఆస్కారం లేకుండా సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ చేయడం లక్ష్యంగా కులం, మతం, పార్టీతో సంబంధం లేకుండా అర్హత ఉన్న ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ప్ర భుత్వం వైసిపి ప్రభుత్వం అని పేర్కొన్నారు. ముందుగా వీరనారాయణం గ్రామంలో గ్రామ సందర్శన చేశారు, ఈ కార్యక్రమంలో రాష్ట్రం ఫోక్ %ు% కల్చరల్ డైరెక్టర్ వాకాడ రాంబాబు, వైస్ ఎంపీపీ పినిశెట్టి వెంకటరమణ, మండల పార్టీ అద్యక్షుడు మోపాడ కుమార్, పోతనపల్లి సర్పంచ్ కూనిరెడ్డి వెంకటరావు, జేసీఎస్ మండల ఇంచార్జి వాకాడ సతీష్, సీతంపేట వార్డు సభ్యులు చింతల నారాయణమూర్తి, జగదీష్,



నౌదాసరి వరలక్ష్మి, తాతబాబు, అప్పలసత్తి,నక్కా నాగరాజు, యలమంచిలి రాంబాబు, ఈశ్వరరావు, ఆలుగుబిల్లి కాశీ, ధర్మవరం గట్రెడ్డి పైడితల్లి, లగుడు అవతారం, తలారి అనంత్, చలపురెడ్డి శ్రీను, చామలపల్లి సర్పంచ్ జుత్తాడ సూర్యారావు, మోపాడ కోటి, మజ్జి శేఖర్, యలమంచిలి అప్పారావు, జయశంకర్, పాపారావు, మామిడి బుజ్జి, సరిపల్లి గణేష్, కొత్తూరు ఉల్లి శంకర్, వార్డుమెంబర్ భారతి, పెనుగంటి జగదీష్, మరియు సర్పంచ్లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సమయానికి రాని సచివాలయ ఉద్యోగులు



బాడంగి. మార్చి 6. (మేజర్ న్యూస్):రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రజల సమస్యలను వారి వారి గ్రామాల్లోనే ప్రభుత్వము పరిష్కరించాలనే సదుద్దేశంతో సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసిందని నిరుద్యోగులకు ప్రభుత్వం ఉద్యోగాలు కల్పించిందని కానీ ఉద్యోగం వచ్చాక సచివాలయ అధికార్లు మాత్రం సమయపాలన పాటించడం లేదని బుధవారంఉదయం 10:15 నిమిషాలు వరకు ముగడ గ్రమసచివాలయం కనీసం తాళాలు కూడా తీయలేదని భీమవరం సచివాలయంలో తాళం తీసి కాళీ కుర్చీలు దర్శనం ఇచ్చాయని సచివాలయ అధికారులు జాడేలేదని సిఐటియు మండల నాయకులు ఏ సురేష్ అన్నారు ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ సచివాలయానికి సమయానికి రాని వారి పైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం మాటలు తప్ప అధికారుల చేత పనిచేయించే విధానం కనిపించడం లేదని ఆయన విమర్శించారు పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో పనిచేస్తున్నటువంటి గ్రీన్ అంబాసిడర్లకు జీతాలు ఇవ్వాలని వాళ ్ళ యూనియన్ సీఐటీయూ తరపున అడిగితే తిరిగి పంచాయతీ కార్యదర్శులు గ్రీన్ అంబాసిడర్ పైన ఎదురు తిరిగి మీరు శుభ్రంగా పనిచేయడం లేదు మీకు ఎందుకు జీతాలు ఇవ్వాలని మీరు ఎంత టైం పనిచేస్తున్నారు అని అడిగే కార్యదర్శులు సచివాలయాల్లో ఏ విధంగా పనిచేస్తున్నారో ఎంత టైం కు సచివాలయాలకు వస్తున్నారో కళ్ళకు కట్టినట్లు కనిపిస్తుందని ఆయన ఎద్దేవా చేశారు సచివాలయాల్లో సమయపాలన పాటించని అధికారుల పైన గ్రీవెన్స్ లో ఉన్నత అధికారులను కలిసి సమస్యను వివరిస్తామని ఆయన అన్నారు .

సూర్య 17

# విజయనగరం

## మార్కెట్లో ఉన్న చెత్తను ఎప్పటికప్పుడు తరలించాలి: కమిషనర్ రామలక్ష్మి



బొబ్బిలి మార్చి 06(మేజర్ న్యూస్):మార్కెట్లో ఉన్న చెత్తను ఎప్పటికప్పుడు తరలించారని సంబంధించిన మున్సిపల్ సిబ్బంది ని మున్సిపల్ కమిషనర్ ఎల్. రామలక్ష్మి ఆదేశించారు. ఈ మేరకు బుధవారం కమిషనర్ శ్రీమతి ఎల్. రామలక్ష్మి క్షేత్ర స్థాయి పరిశీలనలో భాగంగా పర్యావరణ ఇంజనీరు, పబ్లిక్ హెల్త్ మేస్త్రీలు, వార్డు శానిటేషన్ నుండి ఎన్విరాన్మెంటల్ సెక్రటరీలతో మునిసిపల్ మార్కెట్, చిన్న బజార్ జంక్షన్ మరియు అగురు వీధి సచివాలయం పరిధిలో విస్తృత స్థాయి పర్యటన నిర్వహించారు. అనంతరం చిన్న బజారు జంక్షన్లో పారిశుధ్య కార్మికులతో మాట్లాడి చెత్తను ఏ విధంగా వేరు చేస్తున్నది, తరలిస్తున్నది అడిగి తెలుసు కున్నారు. శానిటేషన్ ప్లాన్, డ్రైన్ క్లీనింగ్ ప్లాన్ వివరాలను వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీ వారిని అడిగి తెలుసుకున్నారు. మునిసిపల్ మార్కెట్లో షాపులను, మార్కెట్ వెనుక ఉన్న కమ్యూనిటీ టాయిలెట్ నిర్వహణను పరిశీలించారు. మార్కెట్ నుంచి వస్తున్న చెప్తాను వెంటనే ఎప్పటికప్పుడు తొలగించాలని, మార్కెట్ కి వచ్చే ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని పబ్లిక్ హెల్త్ మేస్త్రీలకు ఆదేశాలు జారీ చేశారు.

## అగ్రికల్చర్ మార్కెట్ యార్డులో వారపు సంతను పునః ప్రారంభం చేసిన ఎమ్మెల్యే శంబంగి



బొబ్బిలి మార్చి 06(మేజర్ న్యూస్):బొబ్బిలి పట్టణంలో గల అగ్రికల్చర్ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన వారపు సంతను బుధవారం ఉదయం బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు పునః ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అన్ని రకాల వసతులతో కూడిన సరుకులు అందుబాటులోకి తీసుకురావాలని ఆశ భావం వ్యక్తం చేసి వారపు సంతను ప్రారంభించడం శుభసూచకమని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణ రావు,వైస్ చైర్మన్ చెలికాని మురళీకృష్ణ, ఏఎంసీ చైర్మన్ బొమ్మి శ్రీనివాసరావు, పిఎసిఎస్ అధ్యక్షుడు బొమ్మి అప్పలనాయుడు,వైస్ ఛైర్మన్ తెంటు పార్వతి, కృష్ణాపురం సర్పంచ్ సింహాచలం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,వైసీపీ నాయకులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీల తీర్మానం ఉంటేనే ఆశ వర్కర్ ను నియమించాలి

ాంబద్రపురం సూర్య న్యూస్ మార్చ్ 6 మండల పరిధిలో నర్సాపురం గ్రామం ఖాళీగా ఉన్న ఆశ వర్కర్ పోస్టును గ్రామపంచాయతీ తీర్మానం మేరకు భర్తీ చేయాలని తెలుగుదేశం నాయకుడు నరసాపురం సర్పంచ్ కోట వెంకటనాయుడు డిమాండ్ చేశారు ఈ మేరకు బుధవారంఅరికతోట ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా సమయం ఆశా వర్కర్ మృతి చెందడంతో అప్పటినుంచి ఈ పోస్ట్ ను భర్తీ చేయకుండా కాలయాపన చేయడమే కాకుండా పంచాయతీ తీర్మానం నోటిఫికేషన్ ఇవ్వకుండా అధికార పార్టీకి చెందిన కొంతమంది కుట్రలో చేస్తున్నారని అధికారులు మాత్రం నిబంధనలను మేరకు ఆశ వర్కర్ పోస్ట్ భర్తీ చేయాలని డిమాండ్ చేశారు

## శివాలయంలో బేబీ నాయన ప్రత్యేక పూజలు



రామభద్రపురం సూర్య న్యూస్ మార్చ్ 6 మండల పరిధిలో కొత్తరక గ్రామం నూతనంగా నిర్మించిన శివాలయంలో టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి బేబీ నాయన ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయనకు వేద పండితులు ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందించారు ఈ కార్యక్రమం టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు మడక తిరుపతి నాయుడు కొత్త రేఖ సర్పంచ్ కిలపర్తి మురళి మల్లంపేట సర్పంచ్ వంగపండు పద్మావతి నరసాపురం సర్పంచ్ కోట వెంకట నాయుడు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు వైభవంగా శివపార్వతులు కళ్యాణం ఈ సందర్భంగా శివాలయంలో శివపార్వతులు కళ్యాణానికి వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## దూదేకుల ముస్లింల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వ విప్ కి విన్నవించిన డైరెక్టర్ మదీన

లక్కవరపుకోట మార్చి )విజయనగరము జిల్లా లోని ఎస్ కోట నియోజక వర్గంలోని 5 మండలాలలోని దూదేకుల ముస్లిం కులస్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్సీ కార్పొరేషన్ ఛైర్మన్ కి వినతి పత్రం ద్వారా విన్న వించినట్లు దూదేకుల ముస్లింజరిగిన దూదేకుల ముస్లిం ల ఆత్మీయ సమ్మేళనము లో ముఖ్య అతిధిగా పాల్గొన్న ప్రభుత్వ విప్ కి చైర్మన్ లకు జిల్లాలోను అలాగే నియోజక వర్గం లోను ఎదుర్కుంటున్న సమస్యలను వివరించానని ఆయన తెలిపారు

## నూతన ఆరోగ్య ఉపకేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే శంబంగి



బొబ్బిలి: మార్చి 06(మేజర్ న్యూస్ ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెల్నెస్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఎమ్మెల్యే శంభంగి వెంకట చిన అప్పలనాయుడు తెలిపారు. ఈ మేరకు బొబ్బిలి నియోజకవర్గం బొబ్బిలి మండలం రంగరాయపురం గ్రామంలో సుమారు 20.80లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన ఆరోగ్య ఉప కేంద్రం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా బొబ్బిలి ఎమ్మెల్యే శ్రీ శంబంగి వెంకట చిన అప్పలనాయుడు హాజరై స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ డిఇ అప్పారావు, ఎఇ రాజశేఖర్, పిఎసిఎస్ అధ్యక్షుడు బొమ్మి అప్పలనాయుడు, మాజీ సర్పంచ్ గేదెల సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు ఉత్తరావల్లి అప్పలనాయుడు, జెసిఎస్ కన్వీనర్ తమ్మిరెడ్డి దామోదర్, వైసీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ వీర బ్రహ్మేంద్ర స్వామి తీర్ధం అలరించిన బాలల నృత్యాలు

లక్కవరపుకోట, మార్చి 6, మండలం లోని లింగం పేట గ్రామంలో గల శ్రీ వీర బ్రహ్మేంద్ర స్వామి ఆలయ 30 వ తీర్ధం బుధవారము వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి అలయ ధర్మకర్త కొచ్చెర్ల ఈశ్వర రావు కుటుంబసభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు సాయంత్రం ఏర్పాటు చేసిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా గ్రామానికి చెందిన విద్యార్థినీలు చేసిన నృత్యాలు ఆహుతులను అలరించాయి.

# భూ హక్కు పత్రాలు పంపిణీ

## శాసనసభ్యులు ముత్తం శెట్టి



ఆనందపురం,మార్చ్ 6 మేజర్ న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న రిజిస్ట్రేషన్ ఇళ్ల పట్టాల పంపిణీ లబ్ధిదారులకు జారీ మరో అడుగు ముందుకేసి లబ్ధిదారులకు ప్రభుత్వం రూపాయి ఖర్చుతో రిజిస్ట్రేషన్ చేయించి హక్కు పత్రాన్ని అందజేయడం శుభ పరిణామమని శాసనసభ్యులు అవంతి శ్రీనివాసరావు ఆశ భావం వ్యక్తం చేశారు. ఆనందపురం మండలంలో బుధవారం సోంత్యం పంచాయతీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సుమారు 300 మందికి శాసనసభ్యులు అవంతి శ్రీనివాసరావు చేతుల మీదుగా అందించడం జరిగింది. సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు సొంతింటి కల జగన్ మోహన్ రెడ్డి తోనే సాధ్యమైంది అని తెలిపారు తీ ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో ఎన్.అప్పలనాయుడు, తాసిల్దార్ హేమంత్ కుమార్, మండల అధ్యక్షులు బంక సత్యం జెడ్పిటిసి కోరాడ వెంకటరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకట్రావు,వైస్ ఎంపీపీ పాండ్రంకి శ్రీను, ఏఎంసి వైస్ చైర్మన్ అప్పలనాయుడు,బొట్ట రామకృష్ణ, బి ఆర్ బి నాయుడు, మహంతి శివాజీ, తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు సీటు ఇచ్చే పార్టీకే మా మద్దతు.



**- ఉత్తరాంధ్ర బీసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మొల్లి రమణబాబు.**

అనకాపల్లి, మార్చి 6, మేజర్ న్యూస్: ఉత్తరాంధ్రలో బీసీలకు సీటు ఇచ్చే పార్టీలకే మా మద్దతు ఉంటుందని ఉత్తరాంధ్ర బీసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మొల్లి రమణబాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనాధికాలంగా బీసీలను ఓట్ బ్యాంక్ గానే వాడుకుంటున్నారని, బీసీలకు రావలసిన రాయితీలు కనుమరుగు అయినాయని అన్నారు. బీసీ కార్పొరేషన్ రుణాలు ఈ నాలుగున్నర సంవత్సరాల్లో ఒక్క రూపాయి కూడా మంజూరు చేయలేదు అన్నారు. 34% ఉన్న రిజర్వేషన్ ను 24% కు కుదించారని, రాష్ట్రంలో అత్యధికంగా ఉన్నటువంటిది బీసీ జనాభానే అయినాప్రాధాన్యత మాత్రం చాలా తక్కువ అని వాపోయారు. రాష్ట్రంలో బీసీలు 139 కులాలు ఉండగా ఏదోక 5, 6 కులాలకు సంవత్సరానికి కులవృత్తి పరికరాలు కొనుగోలు చేయుటకు పదివేలు రూపాయలు ఇచ్చినంత మాత్రాన బీసీ కులాలు అన్ని మీకు ఓట్ వెయ్యాల అని ప్రశ్నించారు. తక్షణమే రాబోయే ప్రభుత్వంలో బీసీ కార్పొరేషన్ రుణాలు మంజూరు చేయాలని, అలానే 34% ఉన్న బీసీల రిజర్వేషన్ ని 50%నికి పెంచాలని అన్నారు. రాబోయే ప్రభుత్వం బీసీ విద్యార్థులకు అత్యధికంగా ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఉత్తరాంధ్ర బీసీ సంక్షేమ సంఘం తరుపున డిమాండ్ చేశారు. ఉత్తరాంధ్ర బీసీ సంక్షేమ సంఘం మహిళ అధ్యక్షులు పెద్దపాటి కల్యాణి, ఉత్తరాంధ్ర జిల్లాల కార్యదర్శి పిల్లల శంకర్, ప్రధాన కార్యదర్శి కృష్ణంనాయుడు, అనకాపల్లి జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శులు సీహెచ్ జగ్గ అప్పారావు, సిమ్మా శ్రీను తదితరులు ప్రకటన విడుదల చేసిన వారిలో ఉన్నారు

## ఉపాధి కూలీలకు రోజు కూలీ 600 రూపాయల పెంచాలి

మెంటాడ, మార్చి 06, మేజర్ న్యూస్:-మండలకేంద్రమైన మెంటాడ కాంప్లెక్స్ ఆవరణలో బుధవారం సోషల్ ఆడిట్ ప్రజా వేదిక కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కౌలు రైతులు సంఘం కార్యదర్శి రాకోటి రాములు మాట్లాడుతూ నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని తాకిన విషయం అందరికీ తెలిసిందే.ఈతరుణంలోఉపాధి కూలీలకు తగిన కూలీ వేయడంలో సంబంధించిన శాఖ అధికారులు తిరస్కరించడం కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కూలీలకు ఎటువంటి సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం అమానుషం అని ఆయన స్పష్టం చేశారు.పని చేస్తున్న ప్రదేశంలో ఉపాది కూలీలకు కనీస సదుపాయాలు కల్పించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్య పాలనకు ఉన్న నిదర్శనంగా చెప్పవచ్చు.పని ప్రదేశంలో కూలీలకూ వేసవి మండుటెండలో పని చేస్తున్న కూలీలకు టెంట్లు, మజ్జిగ,తదితర సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వం పై ఆయన డిమాండ్ చేశారు.పెరుగు తున్నధరల కనుగుణంగా సుమారుగా 600కూలీ రేట్లు పెంచాలని, ఏడాదికి 200రోజులు పనిదినాలు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో గిరిజన సంఘం మండల కార్యదర్శి తామారాపల్లి సోములు తదితరులు పాల్గొన్నారు.

# చేతకాని ముఖ్యమంత్రి గో బ్యాక్

**- ఏఐవైఎఫ్.**

**ఏపీ విభజన హామీలు సాధించటంలో విఫలమైన వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజలు తరిమికొట్టెందుకు సిద్ధం.- ఏఐవైఎఫ్ రాష్ట్ర నేత మహంకాళి సుబ్బారావు.**



అనకాపల్లి, మార్చి 6, మేజర్ న్యూస్: అఖిల భారత యువజన సమాఖ్య – ఏఐవైఎఫ్ అధ్వర్యంలో అనకాపల్లి కొడుగంటి గోవిందరావు భవన్ నుంచి నాలుగు రోడ్ల కూడలి వద్ద అంబేద్కర్ విగ్రహం దగ్గర వరకు ఏపి విభజన హామీలు కొరకై ముఖ్యమంత్రి కేంద్రం మేడలు వంచి సాధిస్తామన్న హామీని నిలబెట్టుకోకుండా తెలుగోడి ఆత్మ గౌరవాన్ని ఢిల్లీ పెద్దల వద్ద సొంత ప్రయోజనాలకోసం తాకట్టు పెట్టారని రాష్ట్ర సహాయ కార్యదర్శి మహంకాళీ సుబ్బారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. 32 మంది ప్రాణత్యాగాలతో సాధించుకున్న విశాఖ ఉక్కు కర్మాగారాన్ని కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రైవేటీకరణ వ్యతిరేఖంగా పోరాడకుండా ఏ మొహం పెట్టుకొని రేపు అనకాపల్లి పర్యటనకు వస్తున్నరాని అన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగులను, విద్యార్థులను అన్ని రంగాల ప్రజలనూ నిలువేత్తున్న మోసం చేశారని వాపోయారు. ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధి %ు% విశాఖ రైల్వే జోన్, పోలవరం ప్రాజెక్టు లపై దృష్టి సారించకపోవటం వల్ల రాష్ట్రానికి తీవ్రనష్టం వాటిల్లిందని అనకాపల్లి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు కన్నబాబు ఆవేదన వ్యక్తంచేశారు. అనకాపల్లిలో జరగబోయే ముఖ్యమంత్రి పర్యటనను అడ్డుకొని తీరుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు గొంతిన ఉషా కిరణ్, వెంకట శ్రీను , చిన్నా, సత్తిబాబు, అప్పారావు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# సచివాలయాలతోనే గ్రామ స్వరాజ్యం

## రాజ్యసభ సభ్యులు గొల్ల బాబురావు, ఎంపీ సత్యవతి



నక్కపల్లి (మేజర్ న్యూస్)గత ప్రభుత్వాలులో ఏ పనికైనా మండల కేంద్రం చుట్టూ తిరిగితే గాని ఆ పని అయ్యేది కాదనీ వైయస్సార్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారధ్యంలో సచివాలయ వ్యవస్థ గ్రామాల్లో తీసుకొచ్చారని , మహాత్మ గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యానికి ఇదే జగనన్న మార్కని రాజ్యసభ సభ్యులు, స్థానిక శాసనసభ్యులు ,ఎస్సీ ఎస్టీ లిస్ట్ కమిటీ చైర్మన్ గొల్ల బాబురావు, అనకాపల్లి పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ బి శెట్టి సత్యవతి సంయుక్తంగా అన్నారు .ఎంపీ ,ఎమ్మెల్యే అభివృద్ధి నిధులతో ప్రతిష్టాత్మకంగా మండలంలోని ధోనివాని లక్ష్మీపురం గ్రామంలో నిర్మించిన గ్రామ సచివాలయ ,రైతు భరోసా, విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాలను, గునుపూడి గ్రామంలో సచివాలయ భవనం ,ఉద్దండ పురం గ్రామంలో రైతు భరోసా, గ్రామీణ వైద్యశాల, చిన్న దొడ్డుగల్లు గ్రామంలో గ్రామ సచివాలయం భవనాలను రాజ్యసభ సభ్యులు గొల్ల బాబురావు, ఎంపీ డాక్టర్ బీసెట్టి సత్యవతి, పాయకరావుపేట నియోజకవర్గం వైకాపా సమన్వయకర్త శాసనసభ్యులు కంబాల జోగులు ల చేతుల మీదుగా బుధవారం ప్రారంభించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ గ్రామం చూసిన పలు అభివృద్ధి పథకాలతో కలకలాడుతున్నాయని ప్రజల వద్దకే పరిపాలన తీసుకొచ్చిన మహోన్నత వ్యక్తిని ఇటువంటి ముఖ్యమంత్రిని భారత దేశంలో ఏ రాష్ట్రంలో చూడని విధంగా మన రాష్ట్రం అభివృద్ధి చేశారని అన్నారు రెండో దఫా జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా కోరుకుంటున్నారని అభివృద్ధిని చూసి ఆదరించాలని పిలుపునిచ్చారు. ఏ గ్రామానికి వెళ్ళిన ఆ గ్రామంలో పాఠశాలల మొదలుకొని పరిపాలన వ్యవస్థ అంతా ఒకేచోట చూడగలుగుతున్నామంటే అదే జగనన్న లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, జడ్పిటిసి గోసలకాసులమ్మ ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, అదనపు ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావు, పిఎసిఎస్ అధ్యక్షులు అయినంపూడి బంగార్రాజు, మండల పార్టీ అధ్యక్షులు సీరం నరసింహమూర్తి,పొడగట్ల పాపారావు, ఎలమంచిలి తాతబాబు, సింహాచల దేవస్థానం ప్రత్యేక ఆహ్వానితురాలు జనపరెడ్డి శేషారత్నం, పార్టీ జిల్లా కార్యదర్శి లొడగల చంద్రరావు తోపాటు సర్పంచులు కిల్లాడ కృష్ణ ,పొడగట్ల వెంకటేశ్వరరావు, అయినంపూడి చిన్న పేర్రాజు( బాబు) ,చంద్రరావు, గోసల నరసమ్మ, ఎంపీటీసీలు తోట మనీ, సత్తిబాబు, బచ్చల రాజు, జిల్లా సచివాలయాల జగనన్న కో-ఆర్డినేటర్ సురకాసుల గోవిందు, కొలుకులూరి సురేష్ వర్మ ,గొర్ల నాగప్పలరాజు, అయినంపూడి సురేష్ వర్మ ,సుభాని ,మదీనా బేగం సిద్ధ బత్తుల నూకతాత ,ప్రసాదుల శ్రీను, బొల్లం బాబ్జి ,గొర్ల నరసింహమూర్తి,సొసైటి అధ్యక్షులు కొవిరి రమణ,గొసల రమణ తదితరులు ఉన్నారు

# ఎన్నికల ప్రచార శంఖారావం పూరించిన మాజీ మంత్రి అయ్యన్న



నర్సీపట్నం, మార్చి 6, మేజర్ న్యూస్ : నియోజకవర్గంలోని మాకవరపాలెం మండలం లచ్చన్నపాలెంలో మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు బుధవారం ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా లచ్చన్నపాలెంలో పార్టీ శ్రేణులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. గ్రామంలోని రామాలయంలో పూజలు చేసిన అనంతరం ఆయన ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, ప్రతీ ఎన్నికల ప్రచారాన్ని లచ్చన్నపాలెం నుండే ప్రారంభించడం తనకు అనవాయితీగా వస్తుందన్నారు. వైసీపీ పాలనకు రోజులు దగ్గర పడ్డాయని, వచ్చే ఎన్నికల్లో టిడిపి జనసేన కూటమి ఘన విజయం సాధిస్తుందన్నారు. నియోజకవర్గంలో భారీ మెజారిటీతో తాను గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. టిడిపి జనసేన ప్రభుత్వం వస్తే అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళులా పరిపాలన సాగిస్తుందన్నారు. ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని సూపర్ సిక్స్ పథకాలతో మేనిఫెస్టో టిడిపి విడుదల చేసిందన్నారు. తెలుగుదేశం పార్టీని స్థాపించి అన్న ఎన్టీఆర్ బీసీలను చట్టసభలోకి పంపించారని, చంద్రబాబు నాయుడు వేల కోట్లు బీసీ సంక్షేమానికి ఖర్చు చేశారన్నారు. బీసీలను తెలుగుదేశం పార్టీ వెన్నెముకగా భావిస్తే, వైసీపీ ప్రభుత్వం గత ఐదేళ్లుగా బీసీల వెన్ను విరిచిందన్నారు. వచ్చే ఎన్నికల్లో తనను ఆశీర్వదించాలని ఆయన ఈ సందర్భంగా ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, అయ్యన్న సతీమణి చింతకాయల పద్మావతి, చింతకాయల రాజేష్, సర్పంచ్ పోతల రాంబాబు, మండల పార్టీ అధ్యక్షులు ఎర్రాపాత్రుడు, ఉపాధ్యక్షులు చిరంజీవి, నాయకులు వెంకటరమణ, పోతల అప్పలనాయుడు ,చిరంజీవి రాజు తదితరులు పాల్గొన్నారు



# మిస్సెస్ ఎవిఎన్ కళాశాలకు మాకెన సోదరులు చేయూత

విశాఖపట్నం, మార్చి 6, మేజర్‌న్యూస్:చారిత్రక మిసెస్ ఎ.వి.ఎన్. కాలేజీలో తరగతి గదుల పునరుద్ధరణకు పూర్వ విద్యార్థులు ముందుకు వచ్చారు. 164 ఏళ్ల చరిత్ర కలిగిన మిసెస్ ఎ వి.ఎన్ కళాశాలలో కొన్ని తరగతి గదులు జీర్ణావస్థకు చేరుకున్నాయి. వాటిని పునరుద్ధరించేందుకు కళాశాల యాజమాన్యం పూర్వ విద్యార్థుల సహకారం కోరింది. యాజమాన్యం పిలుపును అందుకున్న కళాశాల పూర్వ విద్యార్థులు ముందుకు వచ్చారు. కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం మాజీ అధ్యక్షులు, రిటైర్డ్ జడ్జ్ మాకెన శ్రీనివాసరావు, ఆయన సోదరుడు మాకెన సీతారామ పాత్రుడు మూడు లక్షల రూపాయలు విరాళాన్ని ప్రకటించారు. అందులో భాగంగా లక్ష రూపాయల చెక్కును వైస్ చైర్మన్, కరస్పాండెంట్ ఎ.వి. అదీప్ భానోజీరావు కు బుధవారం అందజేశారు. కళాశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం. సింహాద్రి నాయుడు, పూర్వ విద్యార్థుల సంఘం కార్యవర్గ సభ్యులు జి త్యాగరాజు, ఎన్. నాగేశ్వరరావు, ఐటి డెవలపర్ ఎం. శ్రీనివాస్ పాల్గొన్నారు. కళాశాలలో అయిదు తరగతి గదులు పునరుద్ధరణకు ఇంజనీరింగ్ విభాగం రూ. 18 లక్షల రూపాయలు అంచనా వేసింది ఒక్కొక్క తరగతి గదికి కనీసం మూడు లక్షల ఖర్చు అవుతున్నట్లు అంచనా. ఈ క్రమంలో మాకెన సోదరులు మూడు లక్షల రూపాయలు ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. చారిత్రక కళాశాల గత వైభవాన్ని తీసుకొచ్చేందుకు పూర్వ విద్యార్థులు సంపూర్ణ సహకారం అందించాలని కరస్పాండెంట్ అదీప్ భానోజీ రావు కోరారు. విశాఖ నగరంలోని మిస్సెస్ ఎ.వి.ఎన్. కాలేజీ కి ఎంతో చరిత్ర ఉందని, ఎందరో ప్రముఖులు ఈ



కళాశాలలో చదువుకుని దేశానికి పేరు తీసుకొచ్చారని ఆయన గుర్తు చేశారు. అటువంటి కళాశాలలో వివిధ రకాల కోర్సులను అందుబాటులోకి తీసుకు వచ్చిందని అన్నారు. ఈ కళాశాల సేవలు భవిష్యత్ తరాలకు కూడా అందించేందుకు వీలుగా పూర్వ విద్యార్థులు, దాతలు ముందుకు రావాలని పూర్వ విద్యార్థి కళాశాల ప్రిన్సిపల్ ఎం సింహాద్రి నాయుడు విజ్ఞప్తి చేశారు. పూర్ విద్యార్థుల సంఘం అధ్యక్షులు ప్రముఖ న్యాయవాది అజ్జరపు సర్వేశ్వరరావు, తన సహచర పూర్వ విద్యార్థులు రామ సాయి తదితరులతో కలిసి మరో రెండు తరగతి గదులు పునరుద్ధరణకు ముందుకు వచ్చారని ప్రిన్సిపాల్ తెలిపారు.

# మహిళలు అన్ని రంగా
# పురోగతి సాధించాలి

**జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత**



పాడేరు,మార్చి 6, మేజర్‌న్యూస్ :మహిళలు అన్ని రంగాలలో గణనీయమైన పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం ఆమె కార్యాలయంలో ఎపి జె ఎసి జిల్లా మహిళా విభాగం ప్రతినిధులు జిల్లా కలెక్టర్ను శాలువాకప్పి, కేక్ కట్ చేయించి సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు రాజకీయ ఆర్థిక, సామాజిక రంగాలలో విజయాలు సాధించాలని చెప్పారు. మహిళల కోసం ప్రత్యేంకగా ఏర్పాటు చేసిన దినోత్సవమే మహిళా దినోత్సవమన్నారు. పరిపాలనాధికారి సావిత్రి, ఎస్ డి సి భవాని, సూపరిండెంట్ ఎం. అరుణకుమారి లను శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎ ఎస్సార్ జిల్లా ఎపిజె ఎసి మహిళా విభాగం చైర్పర్సన్ పి.జగ్గయమ్మ, అసోసియేట్ చైర్పర్సన్ శాంత కుమారి, జనరల్ సెక్రటరీ కె. సంధ్యారాణి, సెక్రటరీ జె. వెంకట లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# సవే..శక్తి అదే పైడి రజిని తత్వం



విశాకపట్నం, మార్చి 6: విశాఖ నగరంలో పైడి రజిని అంటే తెలియని వారుండరేమో. సేవాశీలి, మృదుస్వభావి, సహనశీలి, మోడలింగ్, ఆంగ్ల విద్యాబోధన, మహిళా కార్యాక్రమాల నిర్వాహణ రంగాల్లో ఆమె గణతికెక్కింది. మనకున్నదాంట్లో కొంత ఇతరులకు ఇచ్చేయకపోతే..లావెక్కిపోతాం అనుకున్నారో ఏమో..పేదలు, అనాథలకు ఆమె చేస్తున్న సేవలు చూస్తే అర్థమవుతుంది. మహిళా దినోత్సవం సందర్భంగా ఆమె సేవలపై కొంత కథనం

స్వస్థలం అక్కడ..సేవలిక్కడ

శ్రీకాకుళం జిల్లా కనిమమెట్ట గ్రామానికి చెందిన పైడి రజిని స్వాతంత్ర సమరయోధుల కుటుంబానికి చెందినవారు. ఆమె ముత్తాత దివంగత పైడి నరసింహ అప్పారావు ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు, టీటీడీ పూర్వ చైర్మన్ అని తెలిసిందే. ఆంధ్రా యూనివర్సిటీలో ఎంఎ, ఎంఈడీ పూర్తి చేసిన రజిని శ్రీకాకుళం ప్రభుత్వ మహిళా కళాశాలలో లెక్చరర్‌గా కూడా పని చేశారు. ప్రస్తుతం ఏయూలో ఇంగ్లిష్ విభాగంలో పీహెచ్‌డీ చేస్తున్నారు. అంతేకాకుండా ఏవీఎన్ కళాశాలలో ఇంగ్లిష్ విభాగాధిపతిగా ఉన్నారు. చిన్ననాటి నుంచి సామాజిక సేవా కార్యక్రమాలు, కళలు, క్రీడలపై ఆసక్తి ఉన్న ఆమె జేసీఐ ఫెమినా ఇంటర్నేషనల్ సంస్థకు శ్రీకాకుళం బ్రాంచి అధ్యక్షురాలుగా గతంలో సేవలందించి అనేక పురస్కారాలు కూడా అందుకున్నారు.

ఇవిగో ఆమె సేవలు

**మిసెస్ ఇండియా ఏపీ'గానూ విజయం-8న మహిళా దినోత్సవం**

భారతీయ సంప్రదాయ నృత్యంలో కూడా రజిని పలు అవార్డులందుకున్నారు. 8ఏళ్ల క్రితం శక్తి ఎంపవరింగ్ ఉమెన్ అసోసియేషన్ అనే సంస్థను స్థాపించి శ్రీకాకుళం విజయనగరం, విశాఖ జిల్లాల్లో పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. విద్య, వైద్యం, సామాజిక చైతన్యం, ప్రజారోగ్యంపై వివిధ యూనివర్సిటీల్లో సెమినార్లు నిర్వహించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలకు కూడా ఆ సంస్థ ఎంతో ప్రాధాన్యతనిస్తోంది. కేన్సర్ బాధిత చిన్నారుల్ని ఆదుకునేందుకు శక్తి సంస్థ అధ్యక్షురాలుగా రజిని ఎంతో కృషి చేస్తున్నారు.

అనాథలే ఆమె పిల్లలు

విశాఖలోని హిడెన్ స్ప్రౌట్ సంస్థలో ఆశ్రయం పొందుతున్న అనాథలు, మానసిక దివ్యాంగుల కోసం రజిని ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు. ఆ సంస్థను దత్తత తీసుకుని పిల్లలకు దుస్తులు, ఆహారంన, పుస్తకాలు పంపిణీ చేస్తున్నారు. కోవిడ్ సమయంలో లాక్ డౌన్ ఉన్నంతకాలం తమ సంస్థ తరఫున భోజన ఏర్పాట్లు చేస్తూ ఎందరినో ఆమె ఆదుకున్నారు. శ్రీకాకుళంలో రెండేళ్ల చిన్నారికి లివర్ ట్రాన్స్‌ప్లంటేషన్ కోసం లక్షల రూపాయలు కాగా రజినియే తొలుత స్పందించి లక్షలాది రూపాయల్ని విరాళంగా అందజేసిన సంస్థగా కూడా 'శక్తి' గుర్తింపు పొందింది. మహిళలు అన్ని రంగాల్లోనూ రాణించాలన్న ఉద్దేశంతో రజిని మిస్సెస్ ఇండియా ఏపీ పోటీల్లో పాల్గొని 2021లో విజేతగా నిలిచారు. 2022లో రాజస్థాన్‌లో జరిగిన మిసెస్ ఇండియా పోటీల్లో మిస్సెస్ ఇండియా టాలెంటెడ్‌గా ఎంపికైన ఆమె చరిత్ర సృష్టించారు. ఏటా ఉగాది రోజున విశాఖ ఉత్సవాలు నిర్వహిస్తూ వివిధ రంగాల్లో ప్రతిభవంతుల్ని ఎంపిక చేసి శక్తి సంస్థ తరఫున పురస్కారాలందిస్తూ వచ్చారు. బాలికల్లో ఆత్మస్థయిర్యం నింపేందుకు, ఆత్మ రక్షణకు దోహదం చేసేందుకు మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ ఇచ్చేందుకు ఎంతోమంది బాలికలి& ఆమె ప్రోత్సహిస్తున్నారు. గ్రంథాలయాల అభివృద్ధికి కూడా తన వంతు సహకారం అందిస్తున్నారు. నిరుపేద విద్యార్థుల చదువు కోసం ఇతోధికంగా పైడి రజిని సహాయ సహకారాలు అందిస్తున్నారు. యోగాతో పాటు క్రీడల్లోనూ ఆమెకు ప్రావీణ్యముంది

# అనకాపల్లి పిసినికాడలో
# నేడు సీఎం బహిరంగ సభ

**ట్రాఫిక్ మళ్లింపు. - జిల్లా ఎస్పీ కె.వి. మురళీకృష్ణ**



అనకాపల్లి, మార్చి 6, మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి వైయస్సార్ చేయూత నాలుగో విడత నిధులు విడుదల సందర్భంగా నేడు అనకాపల్లి మండలం పిసినికాడ గ్రామం బహిరంగ సభ కు విచ్చేయనున్న సందర్భంగా ప్రజల సౌకర్యార్థం భారీ వాహనాలు, కంటైనర్లు, టిప్పర్లు లారీలు మొదలగు వాహనాలను ట్రాఫిక్ దృష్ట్యా మళ్లింపు చేసామన్నారు. ఉదయం 9. 30 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు మాత్రమే ఈ ట్రాఫిక్ మళ్లింపు భారీ వాహనాలకు ఉంటుందన్నారు. విశాఖపట్నం నుండి తుని వైపు జాతీయ రహదారి మీదుగా వెళ్లే వాహనాలు విశాఖపట్నం నుండి బయలుదేరి లంకెలపాలెం జంక్షన్ - పరవాడ - అచ్యుతాపురం - ఎలమంచిలి - రేగుపాలెం జంక్షన్ జాతీయ రహదారి మీదుగా తుని చేరుకోవాలి అన్నారు. తుని నుండి విశాఖపట్నం వైపు వాహనాలు వెళ్లేందుకు తుని - రేగుపాలెం జంక్షన్, ఎలమంచిలి బైపాస్ - అచ్యుతాపురం - పరవాడ - లంకెలపాలెం జంక్షన్ జాతీయ రహదారి మీదుగా విశాఖపట్నం చేరుకోవాలి అన్నారు. సబ్బవరం జాతీయ రహదారి మీదగా వచ్చే వాహనాలు అసకపల్లి - లంకెలపాలెం జంక్షన్ - పరవాడ - అచ్యుతాపురం - ఎలమంచిలి బైపాస్ - రేగుపాలెం జంక్షన్ జాతీయ రహదారి మీదుగా తుని వైపు వెళ్లవచ్చునన్నారు. చోడవరం నుండి తుని వైపు వెళ్లే వాహనాలు అనకాపల్లి బ్రిడ్జి - మునగపాక - పూడిమడక రోడ్డు - అచ్యుతాపురం జంక్షన్ - ఎలమంచిలి బైపాస్- రేగుపాలెం జంక్షన్ జాతీయ రహదారి మీదుగా తుని వైపు వెళ్లవచ్చునని అన్నారు. ప్రజలు నేడు జరగబోవు ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ట్రాఫిక్ మళ్లింపును దృష్టిలో ఉంచుకొని సురక్షితంగా ప్రయాణం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# 2,868 మంది రైతులకు రూ.1.53 కోట్లు ఇన్ పుట్ సబ్సిడీ పంపిణీ

1294.58 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీని వర్చువల్ గా విడుదలచేసిన ముఖ్యమంత్రి. - జిల్లానుంచి పాల్గొన్న కలెక్టర్, అధికారులు రైతులు

పాడేరు :మార్చ్ 06: మేజర్ న్యూస్ :ఖరీఫ్ వర్షాభావం వల్ల, మిచాంగ్ తుపాను వల్ల నష్టపోయిన రైతులకు సీజన్ మగిసేలోగా రైతన్నలకు తోడుగా, అండగా ప్రభుత్వం ఉంటుందనే భరోసాను కల్పిస్తూ అడుగులు ముందుకేస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి స్పష్టం చేసారు. బుధవారం ముఖ్యమంత్రి తాడేపల్లి లోని క్యాంప్ కార్యాలయం నుండి వర్చువల్ విధానంలో సమావేశమై రైతులకు ఇన్ పుట్ సబ్సిడీని బటన్ నొక్కి రైతుల ఖాతాలకు జమ చేసారు. జిల్లా నుండి ఈ కార్యక్రమాన్ని కలెక్టరేట్ విసి హాలు నుండి జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత, వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు పాల్గొని వీక్షించారు. అనంతరం జిల్లాలోని ఖరీఫ్ వర్షాభావ పరిస్థితులు, మిచాంగ్ తుఫాను ప్రభావంతో పంట నష్ట పోయిన 2,868 మంది రైతులకు రూ.1,52,73,797లు ఇన్ పుట్ సబ్సిడీ నమూనా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో గత మిచాంగ్ తుఫాన్ వల్ల సుమారు 1093 హెక్టార్లలో వివిధ పంటలు నష్టపోయిన 2686 మంది రైతులను గుర్తించడం జరిఉగిన్దన్నారు. ఏ సీజన్ లో జరిగిన నష్టాన్ని అదే సీజన్ లో నష్ట పరిహారం అందించటం గొప్ప విషయమని, రైతులందరూ ఈ ప్రభుత్వానికి క్రుతజ్ఞులుగా ఉండాలని సూచించారు. పంట వేసిన వెంటనే ఇ- క్రాప్ నమోదు, పంట నష్ట భీమా కల్పించి నష్టపోయిన వెంటనే పరిహారం చెల్లించడంవల్ల రైతులు ఆనందంలో



భాగ స్వామ్యం కావడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు సరస్వతి, జిల్లా వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు ఎస్ బి ఎస్ నంద్, పి. రమేష్ కుమార్ రావు, ఇతర వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

17 సూర్య
శ్రీకాకుళం

## నిర్దేశించిన లక్ష్యాలు సాధించకపోతే చర్యలు తప్పవు

### దుమా పిడి రామచంద్ర రావు



సీతంపేట, మార్చి 6, మేజర్ న్యూస్ :జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలుపై ప్రగతి నివేదిక పై సీతంపేట మండలం, భామిని మండలం యఫ్ ఏ లు, సిఓలు, టిఏలు, ఇసి లు ఎపిఓ లతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి ఈ క్రింది తెలిపిన అంశాలు పై దిశానిర్దేశం చేసి ఈ నెల 20వ తేది లోగా ప్రగతి కనబరచాలని లేని పక్షంలో శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని దుమాపిడి రామచెంద్రరావు హెచ్చరించారు. దీనిలో భాగంగా ప్రగతిలో చిట్ట చివరి స్థానంలో ఉన్న ముగ్గురు యఫ్ ఏ లను భామిని, సీతంపేట వారికి మెమో ఇవ్వడం జరిగిందని ఎంపిడిఓ గీతాంజలి తెలిపారు. టార్గెట్ ప్రాప్తికి 4550 కుటుంబాలకు 100 రోజులు పూర్తి చేయుట గురించి ప్రతి రోజు పంపే లేబర్ రిపోర్టు కి మస్టర్ జనరేషన్ కి గల తేడా గురించి అమలులో భాగంగా క్షేత్ర స్థాయిలో జరుగు లోపాలు లేకుండా జాగ్రత్త వహించాలాన్నారు. ఈ సమావేశం లో సీతంపేట యం పి డి ఓ- కె.గీతాంజలి, భామిని యం పి డి ఓ శ్రీహరిరావు ఎపిడి -క్లస్టర్ సీతంపేట హాజరయ్యారు.

## నేడు సీతంపేట రానున్న ఏపీ ఎస్టి కమిటీ చైర్మన్ డాక్టర్ డివిజి శంకర్ రావు

సీతంపేట మార్చి 6 మేజర్ న్యూస్:నేడు (గురువారం )సీతంపేట, మెలియాపుట్టి మండలాల్లో పర్యటించనున్నారని డిప్యూటీ డైరెక్టర్ అన్నదొర బుధవారం ఓ ప్రకటన లో తెలిపారు.గురువారం మెలియాపుట్టి చేరుకొని తహసీల్దార్ కార్యాలయంలో గిరిజన లు సమస్యలు, వారి విజ్ఞాపలను స్వీకరించి, గిరిజసంఘాలుతో సమీక్ష చేస్తారని డి డి తెలిపారు. తదుపరి సీతంపేట చేరుకొని స్థానికి ఏరియా హాస్పటల్, ఎస్ టి బాలికల వసతి గృహాన్ని సందర్శించి, మధ్యాహ్నం ఐటీడీఏ సెక్టోరియల్ అధికారులు తో సమీక్ష జరిపి, అనంతరం విజయనగరం చేరుకుంటారని డి డి అన్నదొర స్పష్టం చేశారు.

## మున్సిపల్ కమిషనర్ కలిసిన శ్రీశయన కార్పొరేషన్ చైర్మన్ డి.పి దేవ్



శ్రీకాకుళం మార్చి 6( మేజర్ న్యూస్):మున్సిపల్ కమీషనర్ ఎం తమీమ్ అన్సారియా ను మున్సిపల్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి అభినందనలు తెలియజేసిన శ్రీశయన కార్పొరేషన్ చైర్మన్ డి పి దేవ్. చైర్మన్ వెంట మెండ రాంబాబు కూడా ఉన్నారు.

# బిసిల ఉన్నతి తెలుగుదేశం తోనే సాధ్యం

**- బీసీలు అంటే బ్యాక్ వర్డ్ క్లాసెస్ కాదు.బ్యాక్ బోన్ క్లాసెస్**

**-బీసీ డిక్లరేషన్ ను స్వాగతిస్తున్నాము**

**- మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణ మూర్తి**



నరసన్నపేట మార్చి 6 (మేజర్ న్యూస్ ): నరసన్నపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాజీ శాసనసభ్యులు నరసన్నపేట నియోజకవర్గ ఇన్చార్జ్ బగ్గు రమణమూర్తి మాట్లాడుతూ మంగళగిరిలో జరిగిన జయహో బీసీ సభలో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ప్రకటించిన బీసీ డిక్లరేషన్-ను తాము స్వాగతిస్తున్నామని అన్నారు . తెలుగు వాళ్ళ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన పార్టీ, అణగారిన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా బలహీన వర్గాలకు అధిక ప్రాధాన్యతనిస్తూ బీసీలు అంటే బ్యాక్ వర్డ్ క్లాస్ కాదని బీసీలు అంటే పార్టీలకు బ్యాక్ బోన్ అని మొదటి నుంచి నమ్ముతూ వారి అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేసి అమలు చేసిన పార్టీ టిడిపి మాత్రమే అని, తెలుగుదేశం పార్టీ ఆవిర్భావము నుండి బీసీలకు అండగా ఉన్న పార్టీ అని,తమ అధినేత పేర్కొన్న విధంగా బీసీల డీఎన్ఏలోనే తెలుగుదేశం పార్టీ ఉందన్న మాట అక్షర సత్యం అన్నారు. బీసీలకు ఉన్నత స్థానాన్ని ఇచ్చి గౌరవించిన ఏకైక పార్టీ తెలుగుదేశం మాత్రమే అని అన్నారు. తమలాంటి వాళ్లకు శాసనసభ్యులుగా,మంత్రులుగా, పార్లమెంటు సభ్యులుగా అవకాశం కల్పించి బీసీలపై ప్రేమను చాటుకున్నపార్టీ తెలుగుదేశం అని అన్నారు. ఉత్తరాంధ్ర కేంద్రంగా బీసీ నేతలను ఎందరినో ప్రోత్సహించిన పార్టీ తమదని అన్నారు. బీసీ సబ్ ప్లాన్ కోసం ఏటా నిధులు కేటాయింపు చేస్తామని చెప్పడం, లక్షన్నర కోట్ల రూపాయలతో నిధులను కేటాయించి వారి ఉన్నతికి శ్రీకారం దిద్దుతామని చెప్పడం హర్షణీయం అన్నారు.బీసీలకు యాభై ఏళ్లకే నెలకు నాలుగు వేల రూపాయల పింఛను ఇస్తామని చెప్పడం,అలానే వారి కోసం ప్రత్యేక రక్షణ చట్టం తీసుకుని వస్తామని ప్రకటించడం చంద్రబాబు విజన్ కు తార్కాణమని కొనియాడారు. బీసీ రిజర్వేషన్లను 34 శాతం అమలు చేస్తామని,స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లను 24 శాతానికి తగ్గించి అమలు చేసిన అనాలోచిత నిర్ణయం వైసీపీ ప్రభుత్వానిదే అని విమర్శించారు. చట్ట సభలలో బీసీలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు కృషి చేస్తామని చెప్పడం ఎంతో మంచి నిర్ణయమని, గతంలో పాలకులు ఎవ్వరూ ఈ విధంగా ఆలోచించలేదన్నారు. బీసీలకు ఆర్థిక ప్రోత్సాహకాలు అందిస్తామని, ఉపాధి ప్రోత్సాహకాలు పునరుద్ధరిస్తామని చెప్పడం, అందుకు తగ్గ ప్రణాళికను ప్రకటించడం తెలుగుదేశం పార్టీ నిబద్ధతకు తార్కాణం అని తెలిపారు. చట్టం ప్రకారం కుల గణన నిర్వహిస్తామని, పది లక్షల రూపాయల చంద్రన్న బీమా, లక్ష రూపాయలు పెళ్లి కానుక అందిస్తామని, శాశ్వత కుల ధ్రువీకరణ పత్రాలు ఇస్తామని,గతంలో ఉన్న విద్యా పథకాలు అన్నింటినీ పునరుద్ధరిస్తామని, వెనుకబడిన కులాలకు చెందిన విద్యార్థులకు ఆర్థిక చేయూత అందిస్తామని పేర్కొనడం చంద్రబాబు నాయకత్వ పటిమకూ,దార్శినికతకూ తార్కాణం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట నియోజకవర్గ టిడిపి నేతలు పాల్గొన్నారు.

## గుంపలో గీత గాన యజ్ఞం



పార్వతిపురం రూరల్, మార్చి 6 (మేజర్ న్యూస్): కొమరడం మండలం గుంప గ్రామంలో స్వయంభు వెలుస్తున్నటువంటి బలరాముని ప్రతిష్టించబడిన సోమేశ్వరాలయంలో శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని గీత గాన యజ్ఞం నిర్వహించారు. బుధవారం ఈ కార్యక్రమం శ్రీ విద్యా సర్వ మంగళ దేవి పీఠం వ్యవస్థాపకులు మురిపాక కాళిదాసు శర్మ యాజ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా కాపారపు ఫౌండేషన్ సభ్యులు కాళిదాసుని ఘనంగా సన్మానించారు. గుంప ఆలయానికి ఎంతో చరిత్ర ఉందని నాగావళి ,జంగావతి నదీ సంఘంలో స్వయంభుగా విరిసిన సోమేశ్వరానికి విశిష్ట వైభవం ఉందని, ఆలయం ప్రస్తుతం శిథిలావస్థలో ఉండడంతో దాతల సహకారంతో నిర్మాణ పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు.

## 100 రోజుల పని దినాలపై దృష్టి సారించండి



మెలియాపుట్టి. మేజర్ న్యూస్...ఉపాధి హామీ పనులను వేగవంతం చేయాలని మెలియాపుట్టి ఎంపిడిఓ జి భాస్కర రావు అన్నారు. బుధవారం స్థానిక ఉపాధి హామీ కార్యాలయం ఆవరణలో ఉపాధి సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పనులు వేగవంతం చేయాలని అన్నారు. అదేవిధంగా 100 రోజుల పని దినాలపై దృష్టి సారించాలన్నారు. ప్రతీరోజూ ఒక గ్రామంలో 100 మందికి తగ్గకుండా వేతనదారులు పనిచేయాలన్నారు. సమయపాలన పాటిస్తూ కొలతల ప్రకారం పనులు చేయాలని అదే విధంగా క్షేత్రస్థాయిలో నిర్దేశించిన లక్ష్యాలు చేరుకోవాలని అన్నారు. ఏపీవో రవి, ఇసి ఆదినారాయణ, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి అబుకాస్ పోటీ పరీక్షలలో చాపర విద్యార్థుల ప్రతిభ



మెలియాపుట్టి ...మేజర్ న్యూస్: శ్రీకాకుళం జిల్లా స్థాయిలో అబాకస్ పోటీ పరీక్షల్లో చాపర విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. చాపర యూనివర్సల్ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న ఆరవ తరగతి విద్యార్థిని శృతి నాలుగో తరగతి విద్యార్థి టుల్లు ప్రధాన్ లో ప్రతిభ కనబరిచారు. వారికి జిల్లాస్థాయి అధికారులు బహుమతులను ప్రధానం చేశారు. ఈనెల 10వ తేదీన విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి కాంపిటీషన్ కు వారు సెలక్ట్ అయినట్లు ప్రిన్సిపల్ శేఖర్ తెలిపారు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు అభినందనలు తెలియజేశారు.

## కాగువాడలో జగనన్న సురక్ష



పాతపట్నం మేజర్ న్యూస్:మార్చ్ 6:పాతపట్నం మండలం కాగువాడ గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు డాక్టర్స్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు వినియోగించు కోవాలని అన్నారు. పేద ప్రజలకు మెరుగైన వైద్యం జగనన్న ఆరోగ్య సురక్షతో దొరుకుతుందని తెలిపారు.

# సవత్తరంగా మారిన ఎస్ కోట నియోజక టీడీపీ రాజకీయం

**లలిత కుమారి కి టికెట్ ఇస్తే నే టీడీపీ గెలుస్తుంది**

**రాజకీయా విశ్లేషకులు అధిష్టానం నిర్ణయం కోసం ఎదురుచూపులు**





లక్కవరపుకోట మార్చి )ఎస్ కోట నియోజక వర్గం టీడీపీ లో రాజకీయం రసవత్తరంగా మారింది ఎమ్మెల్యే టికెట్ నాకు అంటే నాకు అని గొంప కృష్ణ మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారీలు చెబుతున్నారు అయితే నియోహక వర్గం లో మారిన రాజకీయ పరిణామాలు దృష్ట్యా ఎమ్మెల్యే గా ఎంతో అనుభవం వున్నా లలిత కుమారికి క్షేత్ర స్థాయి లోని ప్రతి గ్రామం లోని నాయకులూ కార్యకర్తలతో ముఖ పరిచయాలు వున్నాయి ఆమెకు టికెట్ ఇస్తే ఆమె కోసం కొత్తగా ప్రచారాలు చేయవల్సిన అవసరం లేదు ఆమె గురించి అధికారులకు కూడా బాగా తెలుసు గెలిస్తే ఎమ్మెల్యేగా ఎలా వ్యవహరించాలోకూడా భాగా తెలుసు మధ్య లో ఆమెకు నియోజక వర్గం లోని కొందరికి కొంత అభిప్రాయ బేధాలు ఏర్పడ్డ మాట వాస్తవమే అయినా వాటిని సరిదిద్దుకునే ప్రయత్నం చేస్తున్నారు యువ నాయకుడిగా అరంగ్రేటం చేసిన గొంప కృష్ణ పట్ల ప్రజలలో మంచి అభిప్రాయం వున్నా క్షేత్ర స్థాయి లో పరిచయాలు లేవు నియోజక వర్గ ప్రజలందరికి కృష్ణ గురించి పూర్తిగా తెలియదు కనుక ఇతనికి టికెట్ ఇస్తే ఇప్పటికిప్పుడు పరిచయాలు చేసుకుని ఆ పరిచయాలను ఓట్లు రూపం లోకి మార్చుకోగలరా ?అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి ఒక వైపు వైసీపీ వర్గం వారు కూడా గొంప కృష్ణకి టికెట్ ఇస్తే తమ గెలుపు చాలా సులభం అవుతుంది అని అభిప్రాయ పడుతున్నారు ఈ టగ్ అఫ్ వార్ లో అనుభవజ్ఞురాలు అయిన లలితమ్మకు టికెట్ ఇస్తే టీడీపీ గెలుస్తుంది అని రాజకీయ విస్లేషసకులు అంటున్నారు ఇందుకూరి రఘురాజు కొందరు నాయకులూ టీడీపీ లో కలిసినా ఈ కలయిక పట్ల ప్రజలలో పెద్ద సదభిప్రాయం లేదు కనుక పార్టీ కి పెద్దగా కలిసొచ్చేది లేదు అని ఎన్నో లెక్కలు తీసివేతల మధ్య అనుభవం లేని గొంప కృష్ణకంటే లలితమ్మకు టికెట్ ఇస్తే మంచిది అనే అభిప్రాయం ప్రజలనుంచి వ్యక్తమవుతుంది కొంత అనుభవం వచ్చే వరకు గొంప కృష్ణ పార్టీ లో కీలక స్తానం లో వుండి అన్నిటిని తెలుసుకోవడం మంచిది అనే అభిప్రాయం కూడా వ్యక్తం అవుతుంది ఏది ఏమైనా టీడీపీ పార్టీ కి ఈ ఎన్నికలు చాలా కీలకం కనుక ఎవరికీ టికెట్ ఇచ్చిన గెలవాలంటే కలిసి పని చేయాలన్నదే టీడీపీ నాయకులూ కార్యకర్తల్లో వున్నా మనోభిమతం చూడాలి ఈ వూగిస లాటను అధిష్టానం ఏ విదంగా ముగిస్తుందో ఇప్పటికే గొంప కృష్ణకు టికెట్ ఖరారు అనే పుకార్లను లలితమ్మ వర్గం కొట్టి పారేస్తున్నారు అధిష్టానం కూడా అన్ని కార్యక్రమాలు లలిత కుమారికి అప్పగిస్తూ గొంప కృష్ణను పెద్దగా ప్రజల్లోకి తీసుకు రాక పోవడం కూడా ఎవ్వరికి అర్ధం కానీ మిస్టరీ

## మహా శివరాత్రి సందర్బంగా ఎల్ కోట వీరభద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు శ్రీ హరి శర్మ



లక్కవరపుకోట మార్చి )లక్కవరపుకోట మండల కేంద్రం లో గల శ్రీ భద్ర కాళీ సమేత వీరభధ్ర స్వామి ఆలయం లో ఈ నెల 8 వ తేదీ మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధ గురు శుక్ర వారాలలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు వేద పండితులు అక్కా జోస్యుల శ్రీహరి శర్మ తెలిపారు ఈ సందర్భముగా బుధవారం శ్రీ గణపతి శ్రీ శుబ్ర మణ్యేశ్వర స్వామికి అర్చన అభిషేకము ఆదిత్య హృదయం సామూహిక విష్ణు సహశ్రణామ పారాయణం నిర్వహించారు గురువారం శ్రీ శివ పంచాయత దేవతాభిశేకం అర్చన అలాగే లలితా సహస్ర నామ పారాయన ము అలాగే సుక్రవారం మహాశివరాత్రి రోజున సామూహిక రుద్రాభిషేఖం రుద్రా హెూమం జరప బడుతుంది అని సాయంత్రం సామూహిక శివార్చన బిళ్వార్చన కుంకుమ అర్చనలు జరుగుతాయని శివ భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని విజ్ఞప్తి చేసారు

# ఐకమత్యంతో ఓడిద్దాం అనే నినాదం బలపరచండి



కొత్తూరు మార్చి 06(మేజర్ న్యూస్ ) పాతపట్నంవైసీపీ టిక్కెట్ రెడ్డి శాంతికి ఇస్తే ఓడిస్తామని ఉత్తరాంధ్ర పార్టీ పెద్దల దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగిందని,స్థానిక వ్యక్తులకు ఇవ్వాలని ముఖ్యమంత్రినియమించిన పెద్దల దృష్టికి తీసుకొని వెళ్లినట్లుపాతపట్నం మాజీ ఎమ్మెల్యే ధర్మాన నారాయణరావువెల్లడించారు. నాలుగు రోడ్ల జంక్షన్లో గల బుయ్యాలచిట్టిబాబు కాంప్లెక్స్ లో నియోజకవర్గం పరిధిలో ఉన్నఐదు మండలాలకు చెందిన ఎమ్మెల్యే శాంతి వ్యతిరేక వర్గీయలు ఏర్పాటు చేసిన అసమ్మతి సమావేశం లో ధర్మాన నారాయణారావు పాల్గొన్నారు. ఎమ్మెల్యేవేధింపుల గురైన వారంతా కలసి కట్టుగా పనిచేయాలని కోరారు.స్థానిక వ్యక్తి తులసీ కి టిక్కెట్ఇవ్వాలని వైసీపీ పెద్దలను కోరడం జరిగిందన్నారు.హిరమండలం యం పి పి ప్రతినిధి, మండల ప్రత్యేకఆహ్వానితులు తూలుగు తిరుపతి రావు మాట్లాడు తూ ప్రజలఅభిప్రాయాలు పార్టీ ముఖ్యమని , కార్యకర్తలు అభిప్రాయాలు పార్టీ విస్మరించి రెడ్డి శాంతి టిక్కెట్ ఇస్తే ఓడించాడానికి మనమందరంసిద్ధం గా ఉండాలని పిలుపునిచ్చారు. రెడ్డిశాంతికి టిక్కెట్ ఇస్తే ఓడిస్తామనే నినాదం నియోజకవర్గం లోప్రతీ గడపగడప కు సమావేశానికి హాజరైన ప్రతీ కార్యకర్త తీసుకొని వెళ్లి, ఓడిస్తాం అనే నినాదంపడాలని తిరుపతిరావు అన్నారు.ఈ నినాదం ముఖ్యమంత్రి చెవికి చేరాలాన్నారు. మనం ఐదుసంవత్సరాలు రెడ్డి శాంతి బాధలు, వేధింపులుఅనుభవించాం. అందువల్ల మన బాగోగులు చూసేనాయకుడు కావాలన్నారు.పాతపట్నం కు పట్టినదరిద్రానికి మొదట వదిలించేదుకు ప్రయత్నించాలనిఅన్నారు. ఎమ్మెల్యే కొడుకు హిరమండలం జడ్పిటిసిగా ఓడిపోతే ఎందుకు ఓడిపోయాడు, ఎలా జరిగిందని అడిగే వాడు పరిశీలించే నాయకులు జిల్లా , రాష్ట్రం లేరని ఇంతటి దౌర్భాగ్య స్థితి లో పార్టీ వుందని అన్నారు. పాతపట్నం టిక్కెట్ విషయం వ్యతిరేకంగా గా వస్తే పాతపట్నం చీకటిని పార ద్రోలాడానికి కార్యకర్తలు సిద్ధం గా ఉండాలన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా వైసీపీ కోశాధికారియల్ తులసీ వర ప్రసాదరావు మాట్లాడుతూ నియోజకవర్గం కార్యకర్తలు నాయకులను వేధించినఎమ్మెల్యే ఓడించాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గ రాజకీయ పరిస్థితి ని ఉత్తరాంధ్ర పరిశీలకులుదృష్టికి తీసుకొని వెళ్లగా వారందరు ఎమ్మెల్యే కువ్యతిరేకంగా ఉన్నారని అన్నారు. మాజీ జడ్పిటి సిమరియు యన్ ఆర్ ఐ బుయ్యాల చిట్టిబాబుమాట్లాడుతూ స్థానిక పరిస్థితులు అదిష్టానం దృష్టికితీసుకొని వెళ్లడం జరిగిందన్నారు. తులసీ నాయకత్వం బలపర్చడం పట్ల బుయ్యాల సంతోషంవ్యక్తం చేశారు. సమావేశానికి హాజరైన మజ్జిభుజంగరావు బమ్మిడి జగన్నాధం షణ్ముఖరావు, గంగు వాసుదేవరావు వంటి మండల నేతలు తులసీకి టిక్కెట్ ఇవ్వాలని సమావేశంలో డిమాండ్ చేశారు.నియోజకవర్గం నలుమూలాలు నుండి పలువురుఎంపిటిసిలు, సర్పంచ్ లు కార్యకర్తలు భారీ ఎత్తునహాజరయ్యారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ధర్మాన నారాయణ రావు, గంగు వాసుదేవరావు, బుయ్యాల చిట్టిబాబు, బమ్మిడి జగన్నాధం, మజ్జి భుజంగారావు, షణ్ముఖరావు లోతుగెడ్డ లక్ష్మీనారాయణ నాయుడు కోయిలాపు సంజీవరావు, తదితరులు పాల్గొన్నారు

## మంచి నీటి పథకం కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రెడ్డి శాంతి.



పాతపట్నం మేజర్ న్యూస్ : మార్చ్ 6:పాతపట్నం మండలం రొమదళ గ్రామంలో జేజేఎం నిధులతో నిర్మించిన మంచి నీటి పధకం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రెడ్డి శాంతి బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఇంటింటికి సురక్షితమైన మంచి నీరు అందించాలనేది జగనన్న ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు.13 రోజుల్లో ఈ మంచి నీటి పథకం పూర్తి చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పొరపాట్లకు తావు లేకుండా చర్యలు



శ్రీకాకుళం, మార్చి 06(మేజర్ న్యూస్ ): జిల్లాలో పారదర్శక అనుబంధ (సప్లిమెంట్) ఓటర్ల జాబితాల రూపకల్పనకు యంత్రాంగం ఎక్కడ, ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా కృషి చేస్తున్నదని జిల్లా కలెక్టర్ మనజిర్ జిలాని సామూన్ అన్నారు.అనుబంధ ఓటర్ల జాబితా మార్పులు, చేర్పులు, రానున్న 2024 ఎన్నికల సన్నద్ధతపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ తో కలసి ఆయన 36వ వారపు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గడిచిన వారం రోజుల్లో మార్పులు, చేర్పులు కోరుతూ 2099 మంది దరఖాస్తు చేసుకున్నారని అన్నారు. రానున్న ఎన్నికల నిర్వహణలో ఎలాంటి సమస్యలు తలెత్తకూడదనే ప్రధాన ఉద్ధేశ్యంతో ప్రతివారం రాజకీయ పక్షాల ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తున్నామని చెప్పారుఎన్నికల కమిషన్ ఆదేశాలననుసరించి పొలిటికల్ పార్టీ ప్రతినిధులతో, మీడియా ప్రతినిధులతో గురువారం ఉదయం జిల్లా పరిషత్ లో ప్రత్యేక వర్క్ షాప్ ఏర్పాటు చేస్తున్నామని, ప్రతి నియోజకవర్గం నుంచి ఆయా పార్టీలకు ఒక్కొక్క ప్రతినిధి చొప్పున హాజరయ్యేలా చూడాలని ఆయన కోరారు. కీలకమైన అంశాలపై ఈ సమావేశంలో చర్చిస్తామని, అవగాహన కల్పిస్తామని అన్నారుసమావేశంలో సహాయ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, జిల్లా రెవిన్యూ అధికారి ఎం. గణపతి రావు, రౌతు శంకరరావు (వైయస్సార్సీపి), పి.ఎం.జే.బాబు (టిడిపి), సురేష్ బాబు సింగ్ (బీజేపీ), దేశేల్ల గోవింద మల్లిబాబు (కాంగ్రెస్ ), ఎల్ సోమేశ్వర రావు (బిఎస్పి), సి సెక్షన్ సూపరింటెండెంట్ కూర్మారావు తదితరులు పాల్గొన్నారు.

# అంట్లవరం లో ఆక్రమణ గురైన స్మశాన వాటిక



సంతబొమ్మాళి, మార్చి 6, (మేజర్ న్యూస్ ):మండల కేంద్రం సంతబొమ్మాళి గ్రామ పంచాయతీ పరిధిలో ని అంట్లవరం గ్రామం లో స్మశాన వాటికను ఇద్దరు రైతులు ఆక్రమించి కున్నారు.కొంత కాలంగా ఆక్రమణ కు గురైన ఈ స్మశాన వాటిక లో వరి పండించు కొని దర్జాగా అనుభవిస్తుండగా తాజాగా ఆ స్థలం లో గ్రావెల్ వేసి కబ్జా దారుడు అమ్ముకోవడానికి స్కెచ్ వేసినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఈ మేరకు గ్రామానికి చెందిన కొంతమంది రెవిన్యూ అధికారులకు బుధవారం ఈ ఆక్రమణలు పై పిర్యాదు చేశారు. ఈ ఆక్రమణలు కు సంబంచి వివరాలు ఇలా ఉన్నాయి. అంట్లవరం రెవిన్యూ గ్రూపులో సర్వే నెంబర్ 116/6లో 99సెంట్లు స్థలం స్మశాన వాటిక గా నమోదైంది. అయితే ఇదే గ్రామానికి చెందిన శిమ్మ మల్లేష్, మరో రైతు మల్లేష్ లు ఈ స్థలం పై కన్నెశారు.గతం లో ఈ స్థలం ను ఆక్రమించు కొని దర్జాగా వరి పంట పండించి అనుభవిస్తుండేవారు. కాగా ఇటీవల ఈ ప్రాంతం భూముల ధరలకు రెక్కలు రావడం తో అమ్ముకోవడానికి మాస్టర్ ప్లాన్ వేసారు. ప్రధాన రహదారి కి అనుకుని ఉన్న ఈ స్థలం లో రెండు రోజులు గా టిప్పర్లు సాయం తో గ్రావెల్ పోయించి చదును చేయించి పనికి పునుకున్నారు.ఇదేమిటని గ్రామస్తులు అడిగితే కూరగాయలు మొక్కలు పెంచడానికి అని సమాధానం ఇస్తున్నారు.దీనిపై గ్రామస్తులు స్మశాన వాటికి స్థలం ఆక్రమణలు తొలగించండని డెప్యూటీ తహసీల్దార్ కు పిర్యాదు చేశారు. ఈ మేరకు ఆర్ ఐ, సర్వేయర్ లను పంపించి పరిశీలన చేయించి స్మశాన వాటికి బౌండ్రి గుర్తించి ఆక్రమణ దారులపై చర్యలు తీసుకుంటామని అన్నారు.ఇదిలా ఉండగా ఈ ఆక్రమణలు ను ఇదే రహదారి వెంబడి ఆర్ హెచ్ పురం వెళు తున్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, శ్రీకాకుళం పార్లమెంట్ వైసీపీ అభ్యర్ధి పే డా డ తిలక్ స్వయంగా పరిశీలించి రెవిన్యూ అధికారులు కు ఫోన్ ద్వారా సంప్రదించి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## నీటి ఎద్దడి నివారణకు క్రాష్ ప్రోగ్రాం



గరుగుబిల్లి ,మార్చి 6 ,మేజర్ న్యూస్: ప్రస్తుత వేసవి కాలంలో గ్రామ పంచాయతీలో త్రాగునీటి ఎద్దడి నివారణకు గాను క్రాస్ ప్రోగ్రా%శీ% నిర్వహించడం జరుగు తుందని మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూ జీ నాయుడు లు అన్నారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాల యంలో బుధవారం ప్రస్తుత వేసవి కాలంలో గ్రామాల్లో త్రాగునీటి ఎద్దడి నివారణకు సంబంధించి నిర్వహిం చనున్న క్రాష్ ప్రోగ్రాంను ప్రారంభిం చారు. ఈసంద ర్భంగా ఎంపీపీ రామారావు, జడ్పీ వైస్ చైర్మన్ బాపూజీ నాయుడు లు మాట్లాడు తూ ఆయా గ్రామపంచాయతీలలో పూర్తిస్థాయిలో మంచినీటి బోరు బావులను మెరుగు పరచాల్సి ఉందని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి అవసరమైన సామాగ్రిని మండల పరిషత్తుకు మంజూరైన నిధులతో కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఎంపీడీవో పైల సూర్యనారాయణ మాట్లాడు తూ మండల పరిధిలోని ఆయా గ్రామ పంచాయతీలలో క్రాష్ ప్రోగ్రాం నిర్వహణకు సంబంధించి ముందుగా నిర్ణయించిన తేదీలలో బోరు బావులను మరమ్మత్తులు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. ఈకార్య క్రమములో మండల ఆర్ డబ్ల్యు ఎస్ జే ఈ గోపి గౌరీ శంక రరావు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బోను చంద్ర శేఖరరావు , బోను అచ్యుత రావు, తదితరులు పాల్గొన్నా రు

## టెన్త్ టాపర్ విద్యార్థినికి నగదుఅందజేత



గరుగుబిల్లి, మార్చి 6 ,మేజర్ న్యూస్: గత ఏడాది 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో మండల స్థాయిలో టాపర్ గా నిలిచిన అల్లు మాధురికి మండల కేంద్రం శ్రీసాయి నికేతన్ హైస్కూల్ యాజమాన్యం ప్రతినిధి పెద్దింటి శ్రీధర్ రెండు వేల రూపా యలు నగదు బహుమ తిని అందజేశారు. ఈమేరకు శ్రీధర్ తన తండ్రి పెద్దింటి కృష్ణమూర్తి జ్ఞాపకార్థం రెండు వేల రూపాయలు నగదును అల్లు మాధురి తరుపున తండ్రి అల్లు అశోక్ కుమార్ కు అంద జేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో శ్రీ సాయి నికేతన్ హై స్కూల్ ప్రధానోపా ధ్యాయులు రొంపి ల్లి ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే పదవ తరగతి విద్యార్థులు ప్రణాళిక ప్రకారం చదువు కోవాలని కోరారు. ప్రణాళిక బద్ధంగా చదువు కున్నప్పుడు ఉత్తమ ఫలితాలు సాధించ వచ్చని విద్యార్థులకు సూచిం చారు. ఈ కార్యక్రమంలో పక్కి సదాశి వరావు, బొంతాడ సత్యనారాయణ, పత్తిగూల నారాయణ దాసు, ఇజ్జురోతు తాతినాయుడు, పత్తిగూల ఆదినారాయణ , ద్వారపురెడ్డి ప్రసన్న కుమా రి , తదితరులు పాల్గొన్నా

## ఎంబీబీఎస్ డాక్టర్ డిగ్రీపట్టా పుచ్చుకున్నజశ్వంత్




గరుగుబిల్లి, మార్చి 6, మేజర్ న్యూస్: మండల పరిధిలోని రావుపల్లి గ్రామానికి చెందిన గుల్ల జశ్వంత్ కాకినాడ రంగరాయ మెడికల్ కాలేజీలో ఉన్నత విద్య అయిన డాక్టర్ విద్య నభ్యసించి డాక్టరేట్ పట్టా ను అందుకున్నారు. తండ్రి గుల్ల విద్యా సాగర్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో జూని యర్ సహాయకులుగా పని చేస్తున్నారు. తల్లి శ్రీదేవి గృహిణి. చిన్నప్పటి నుండి విద్య లో చురుకుగా వుంటూ తాను డాక్టర్ కావాలన్న కళను నిజం చేశారు జశ్వంత్. గ్రామీణ ప్రాంత ప్రజలకు సేవలు అందిం చాలన్న తపన వున్న ట్టు ఈసందర్భంగా జశ్వంత్ తెలిపారు. భవిష్యత్తులో పీజీ కూడా పూర్తి చేస్తానని పేర్కొ న్నారు. డాక్టర్ డిగ్రీ పట్టా పుచ్చు కున్న జస్వంత్ ను గ్రామ పంచా యతీ మాజీ సర్పంచ్ గుల్ల కాశి నాయుడు, మాజీ ఎంపిటిసి సభ్యురాలు గుల్ల అన్నపూర్ణ మ్మ ,బోను వాగ్దేవి, తదితరులు అభినందించారు

# పంట నష్టానికి సీజన్ ముగిసేలోగానే పరిహారం

విజయనగరంబ్యూరో మార్చి 06: (మేజర్ న్యూస్ ):గత ఏడాది డిసెంబర్ లో సంభవించిన మిచాంగ్ తుఫాన్ పంట నష్టం క్రింద పరిహారం అందించడం లో భాగంగా రైతులకు ఇన్పుట్ సబ్సిడీని బటన్ నొక్కి నేరుగా వారి ఖాతాల్లో జమ చేసారు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి . ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, సంయుక్త కలెక్టర్ కే. కార్తీక్, డి.సి.ఎం.ఎస్. ఛైర్పర్సన్ డా. అవనాపు భావన, జిల్లా వ్యవసయాధికారి తారక రామా రావు , రైతులు బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం మెగా చెక్కును లబ్దిదారులకు అందజేశారు. జిల్లాలో 2023 మిచంగ్ తుఫాన్ కు 297.77 హెక్టార్ల విస్తీర్ణం లో పంట నష్టం జరిగింది. ఇందుకు గాను ఇన్పుట్ సబ్సిడీ క్రింద జిల్లాలో 1059 మంది రైతులకు 50.62 లక్షల పెట్టుబడి రాయితీ ని బుధవారం రైతుల ఖాతాలలో ముఖ్యమంత్రి బటన్ నొక్కి జమ చేసారు. 2019 -20 నుండి 2023-2024 వరకు ఐదేళ్ళలో 15,349 మంది



రైతులకు ఇన్పుట్ సబ్సిడీ క్రింద 543.49 లక్షల రూపాయలను ప్రభుత్వం చెల్లించింది

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు హొటల్స్ రంగాన్ని పరిశ్రమ రంగంగా గుర్తించాలి

### - రాష్ట్ర హొటల్స్అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్.వి.స్వామి



విజయనగరం టౌన్, మార్చి 6, మేజర్ న్యూస్:కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు హొటల్స్ రంగాన్ని పరిశ్రమ రంగంగా గుర్తించాలని...తద్వారా వినియోగదారులకు సంతృప్తి కరమైన సేవలు అందించగలమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హొటల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్ వి స్వామి కోరారు. స్థానిక లేక్ పేలస్ హొటల్లో బుధవారం జరిగిన రాష్ట్ర హొటల్స్ అసోసియేషన్ కార్యనిర్వాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తం గా లక్షల మందికి జీవనోపాధి కల్పిస్తున్న హొటల్స్ రంగం ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటుంది అని అవేదన వ్యక్తం చేసారు. ప్రభుత్వం విధిస్తున్న జిఎస్టీ 12 శాతం ఉందని దాని భారం వినియోగదారుల మీద పడుతుందని ...దానిని 5 శాతం వరకు తగ్గిస్తే... వ్యాపారులకు, వినియోగదారులకు వెసులుబాటు ఉంటుందని తెలిపారు. ఇప్పటికే మహారాష్ట్ర, కర్ణాటక, కేరళ, తమిళనాడులో ఈ విధానం అమలు అవుతున్నదని...దీనివల్ల 20లక్షల కోట్లు రాయితీలు వస్తాయని తెలియజేశారు. దాని ద్వారా చిన్న వ్యాపారులు కూడా అభివృద్ధి చెందుతారని వివరించారు. రాష్ట్రంలో పర్యాటక రంగ అభివృద్ధికి కూడా అవకాశం వస్తుందని తెలిపారు. హొ టల్స్ను రాత్రి 10 గంటల తర్వాత తెరవకుండా నిర్భంధిస్తున్నారని...దానివల్ల ప్రజలకు అవరమైన విధంగా ..అలాగే ప్రయాణీకులకు అందుబాటులో లేకుండా ఉన్నాయని ..ఆ సమయాన్ని రాత్రి 12 గంటల వరకు పెంచాలని కోరారు. ఈ విషయమై పలుమార్లు ప్రభుత్వంతో చర్చలు చేశామని ..అయితే స్థానిక అధికారులు, మున్సిపల్ సిబ్బంది...పోలీసులు చివరకి ఉన్నతాధికారులు సైతం వ్యాపారులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లా అధ్యక్షులు గరి శ్రీనివాసరావు మాట్లాడుతూ హొటల్స్లో అధికారులు దాడులు ఆపాలని ఫుడ్ శాంపిల్ సెంటర్స్ విస్తృతంగా పెంచాలని, శాంపిల్స్ ఏ ప్రాంతానికి ఆ ప్రాంతంలోని చేయాలని డిమాండ్ చేసారు. తనిఖీ విభాగాలకు శిక్షణా శిబిరాలు నిర్వహించాలని సూ చించారు. అలాగే నూతన సాంకేతికతను అందిపుచ్చుకుంటేనే పర్యాటక రంగం అభివృద్ధి అవుతుందని భావించారు. ఇప్పటికే లక్షలాది మందికి ఈ రంగం ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాదని... ఆర్గానిక్ ఫుడ్ కూడా అందించే విధంగా కూడా మెరుగైన సేవలు అందిస్తామని అభిప్రాయపడ్డారు. ఈ సమావే శం లో రాష్ట్ర కార్యదర్శి రఘువీర్ శెనాయ్ జాయింట్ సెక్రటరీ గుడిశా శివ కుమార్, పూర్ణ చందర్ తదితరులు పాల్గొన్నారు

# చేయూత సభనువిజయ వంతం చేయాలి

గరుగుబిల్లి, మార్చి 6, మేజర్ న్యూస్: నాలుగవ విడత అర్హు లైన మహిళలకు ప్రభుత్వం అందజేస్తున్న వై ఎస్ ఆర్ చేయూత కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పైల సూర్యనారాయణ అన్నారు. మండల కేంద్రంలోని వైయస్సార్ క్రాంతి పదము కార్యాలయంలో బుధవారం మండల మహిళా సమాఖ్య , వివోఏలు లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూమండలంలో ఈనెల 10న మాజీ ఉప ముఖ్యమంత్రి కురుపాల శాసన సభ్యులు పాముల పుష్ప శ్రీవాణి ప్రారంభించనున్న నేప థ్యంలో తగు ఏర్పాట్లు చేయాలని మండల వైయస్సార్ క్రాంతి పదం ఏపిఎం పెదిరెడ్ల అప్పల నాయుడుకు సూచించారు. మహిళలు మరింత ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహ న్ రెడ్డి 45 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల లోపు అర్హు లైన మహిళలకు వైయ స్సార్ చేయూత పథక మును అందజే యడం జరుగు తుందన్నారు. ఈనెల10వ తేదీన జరగనున్న కార్యక్రమం కు ముఖ్యఅతిథిగా మాజీ ఉప ముఖ్యమంత్రి కురుపాం నియో జకవర్గం శాసనసభ్యులు పాముల పుష్ప శ్రీవాణి తో పాటు ,మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు, ఉమ్మడి



జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీ నాయుడు లు హాజరు కానున్నారని పేర్కొన్నారు. ఈసమా వేశంలో మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు గంట లక్ష్మీ, సీసీలు చందాన తిరుపతి రావు, చింతాడ ప్రసాద్, బొంగు రామి నాయుడు, కింజ%శీ%గి కృష్ణ, వి లక్ష్మణరావు, తదిత రులు పాల్గొన్నా రు

## తాటిటూరు స్కూల్, అంగన్వాడీ కేంద్రానిఎన్సీ ఈ ఆర్టి టీమ్, 20పైన సర్వే

భీమునిపట్నం రూరల్, మార్చి 06, మేజర్ న్యూస్ : విశాఖపట్నం జిల్లా, భీమిలి మండలం, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల తాటితూరు మరియు అంగన్వాడీ కేంద్రాన్ని ఎన్సీఈఆర్టీ టీం ఇ సి సి ఇ.,ఎన్. ఇ. పి.20 పైన సర్వే చేయడం జరిగింది. దీనిలో భాగంగా పాఠశాలలో ఉన్న వసతులు మరియు భద్రత, విద్యార్థులకు అందిస్తున్నటువంటి మధ్యాహ్న భోజచర్యలు, పాఠశాల మౌలిక సదుపాయాలు, టాయిలెట్స్ నిర్వహణ, ఇతర అకడమిక్ అంశాలకు సంబంధించి అంగన్వాడీ పిల్లలు, ఒకటి రెండు తరగతుల పిల్లలతో, ఉపాధ్యాయులతో మరియు వారి తల్లిదండ్రులతో ముఖాముఖిగా



సమావేశమై పాఠశాలలో విద్యార్థులు పొందుతున్నటువంటి సౌకర్యాలు, సమస్యల పైన మాట్లాడటం జరిగింది. పాఠశాల అంతా పరిశీలించి తీసుకుంటున్నటువంటి జాగ్రత్తల గురించి సర్వే చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్సీఈఆర్టీ ప్రొఫెసర్ డాక్టర్ శిల్పా మనోజ్ఞ మరియు రచయల్ నిఖిత శర్మ , భీమిలి డైట్ లెక్చరర్ సోమయాజులు,ఎమ్. ఇ. ఓ.- 2 జయప్రద, నీలిమ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె .సన్యాసినాయుడు ఉపాధ్యాయుడు పోతురాజు, సి. ఆర్. పి., డైట్ విద్యార్థులు, మరియు అంగన్వాడీ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# 90 లక్షల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాల



విజయనగరం టౌన్, మార్చి 6, మేజర్ న్యూస్:నగరంలోని 28వ డివిజన్ రాజీవ్ నగర్, పి ఎస్ ఆర్ కాలనీలలో 90 లక్షల రూపాయలతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈరోజు రాజీవ్ నగర్ చేరుకున్న ఆయనకు స్థానిక ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. డప్పు వాయిద్యాలతో కోలాహలంగా ఆహ్వానించి, పూల వర్షాన్ని కురిపించారు. ఎన్నో ఏళ్ల నాటి రహదారి సౌకర్యాన్ని తమకు నిజం చేసిన ఆనందంలో రాజీవ్ నగర్ ఆర్చి నుండి ఆంజనేయస్వామి ఆలయం వరకు 400 మీటర్ల పొడవున్న రహదారిని 36 అడుగులు వెడల్పుతో సీసీ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టారు. 67 లక్షల రూపాయలతో నిర్మించిన సువిశాలమైన రహదారి అందుబాటులోకి రావడంతో స్థానికులలో ఆనందం వ్యక్తం అయింది. ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి మాట్లాడుతూ నగరంలో ఇప్పటివరకు అభివృద్ధిని చేసి చూపించామని, మరోసారి అవకాశం ఇస్తే సమస్యలు లేని నగరంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం ద్వారా తెలుసుకున్న సమస్యలను వెనువెంటనే పరిష్కరించగలగాలని అన్నారు.రాజీవ్ నగర్ కాలనీలో ప్రజలు దాహార్తితో అల్లాడిపోయే వారని తమ దృష్టికి వచ్చిన వెంటనే దాసన్నపేట వాటర్ ట్యాంక్ నుండి రాజీవ్ నగర్ కు పైప్ లైన్లు వేసి తాగునీటి సౌకర్యాన్ని కల్పించానన్నారు. గతుకల మయంగా ఉండే రహదారిని పునర్నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చామన్నారు. ఇలా ఒక్కొక్కటి నగరంలో అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతూ ప్రధాన జంక్షలను సుందరంగా తీర్చిదిద్ద గలిగామని అన్నారు. ప్రజలు ఇచ్చిన అవకాశంతో ఇన్ని పనులు చేయగలిగామని, మరోసారి అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేయడానికి అవకాశం ఉంటుందని అన్నారు. పి ఎస్ ఆర్ కాలనీలో రహదారి సరిగా లేదని ప్రజలు చెప్పిన వెంటనే రహదారి నిర్మాణానికి శ్రీకారం చుట్టడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధి మండలి డైరెక్టర్ బంగారు నాయుడు, స్థానిక కార్పొరేటర్ జాకీర్ హుస్సేన్, గణపతి తదితరులు పాల్గొన్నారు

# ఆర్టీసీ లో హెవీ వెహికల్ డ్రైవింగ్ శిక్షణ కు దరఖాస్తు ఆహ్వానం



విజయనగరం టౌన్, మార్చి 6, మేజర్ న్యూస్:ఏపీఎస్ ఆర్టీసీ విజయనగరం డ్రైవింగ్ స్కూల్ ఆధ్వర్యంలో హెవీ వెహికల్ డ్రైవింగ్‌లో శిక్షణ ఇస్తున్నట్లు జిల్లా ప్రజా రవాణా అధికారి సిహెచ్ అప్పలనారాయణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటివరకు 15 బ్యాచ్‌లకు శిక్షణ ఇచ్చాం. 16వ బ్యాచ్‌కు శిక్షణ . ప్రారంభమవుతుంది. 40 రోజుల పాటు మెలకువలతో కూడిన శిక్షణ అందిస్తాం. మెకానికల్ వర్క్, యోగా, ఫస్ట్ ఎయిడ్, ట్రాఫిక్ నిబంధనలు కూడా నేర్పుతాంతెలిపారు. శిక్షణ అనంతరం ఉద్యోగ అవకాశాలు కూడా ఉంటాయని తెలిపారు .శిక్షణ పొందేందుకు ఆసక్తి కలిగిన అభ్యర్థులను 7382924030 నంబరుకు సంప్రదించాలని కోరారు

# గ్రూప్-2 పరీక్ష రాసిన అభ్యర్థులందరికీ మెయిన్‌కు అర్హత కల్పించాలి

## నిరుద్యోగుల ఐక్యవేదిక జాతీయ అధ్యక్షుడు లగుడు గోవిందరావు




విజయనగరం టౌన్, మార్చి 6, మేజర్ న్యూస్:ఇటీవల గ్రూప్-2 పరీక్ష రాసిన అభ్యర్థులందరికీ మెయిన్ కు అర్హత కల్పించాలని నిరుద్యోగుల ఐక్యవేదిక జాతీయ అధ్యక్షుడు లగుడు గోవిందరావు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో 897 గ్రూప్-2 పోస్టులకు ఫిబ్రవరి 25వ తేదీన నిర్వహించిన ప్రాథమిక పరీక్షకు 4 లక్షల మంది హాజరై పరీక్ష రాయడం జరిగిందన్నారు. ఈ పరీక్షలో అనేక తప్పిదాలు ఉన్నాయని ఆరోపించారు. ముఖ్యంగా గ్రూప్ 2 ఎగ్జామ్ సిలబస్ పరిధి దాటి ప్రశ్నలు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. కఠినముగా ప్రశ్నలు సివిల్స్ ఎగ్జామ్ తరహాలో ఉన్నాయని, దీనికి ముఖ్య కారణం అయిన ఏపీపీఎస్ చైర్మన్, సెక్రెటరీ, సభ్యుల నిర్లక్ష్యం కారణంగానే ప్రశ్నాపత్రంలో అనేక తప్పుదాలు చోటు చేసుకున్నాయని ఆరోపించారు. కావున గ్రూప్ 2 మెయిన్ ఎగ్జామ్ కు అందరికీ అవకాశం కల్పించాలని లేదా 1:100 నిష్పత్తిలో అభ్యర్థులను ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న లక్షలాది ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు జారీ చేయాలని, జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని, కేంద్రంలో ఖాళీగా ఉన్న మూడు లక్షల రైల్వే ఉద్యోగాలకు నోటిఫికేషన్ జారీ చేయాలని, స్థానిక ఫార్మా కంపెనీలు అయిన మైలాన్, డాక్టర్ రెడ్డీస్, దివిస్, అరవింద్ ఫార్మా కంపెనీలో 371 డి మరియు 29/1019 ఏక్ట్ ప్రకారం స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం శాసనసభ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐక్య వేదిక సభ్యులు పలువురు పాల్గొన్నారు

# రానున్న ఎన్నికల్లో జగదీశ్వరిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి



గరుగుబిల్లి, మార్చి 6, మేజర్ న్యూస్: త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో కురుపాం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ, జనసేన ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తోయక జగదీశ్వరి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని తెలుగుదేశం పార్టీ నాయకులు ముదిలిబాబు విజయవాంకుసం కోరారు. మండల పరిధిలోని లఖనాపురం గ్రామంలో శంఖారావం కార్యక్ర మంలో భాగంగా బాబు షూ రిటి భవిష్యత్తు గ్యారెంటీ, సూపర్ సిక్స్ పథకాలపై క్లస్టర్ ఇంచార్జిలతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా తెలుగుదేశం పార్టీ పథకాలపై కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రజలకు పథకాలు గురించి వివ రించారు. తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని విజయ వాంకుసం పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొ న్నారు.

# అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినాన్ని సగర్వంగా ఎత్తిపడదాం..!

జి.మాడుగుల, ఫిబ్రవరి 06 మేజర్‌న్యూస్ :దేశంలో బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిజం రాజ్యమేలుతున్న నేటి తరుణంలో మార్చి 8 అంతర్జాతీయ శ్రామిక మహిళా దినం జరుపుకోబోతున్నాం. ఈ సందర్భంగా ప్రపంచ శ్రామిక మహిళా పోరాట స్ఫూర్తినీ, ప్రేరణను సగర్వంగా ఎత్తిపడుతూ దేశవ్యాపితంగా బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిజం అమలు జరుపుతున్న అమానుష హింస, దాడులకు వ్యతిరేకంగా పోరాడాల్సిందిగా, మావోయిస్టు పార్టీ నేత గణేష్ పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం స్థానిక విలేకరులకు ఒక పత్రిక ప్రకటన అందింది. ఏఓబీ జోన్ వ్యాపితంగా గ్రామ గ్రామాన సభలు, సమావేశాలు, ఊరేగింపులు జరపాల్సిందిగా ఏ.ఓ.బీ ఎస్.ఎజ్.సీ పిలుపునిస్తుందను పేర్కొన్నారు.. మహిళలపై పితృస్వామ్యాన్ని అమలు చేస్తూ వారి హక్కులను హననం చేస్తున్న పాలకవర్గాలు మార్చ్ 8ను ఒక పండగలా జరుపుతూ మహిళలలోని పోరాట స్ఫూర్తిని దెబ్బతీయడానికి చేస్తున్న వారి కార్యక్రమాలను బహిష్కరించలని పేర్కొన్నారు.కేంద్రంలో బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు ఆర్.ఎస్.ఎస్-బీ.జే.పీ నరేంద్రమోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన గత 10 ఏళ్ళలో దేశంలో అన్ని సెక్షన్ ల ప్రజలపై ప్రత్యేకంగా మత మైనారిటీలపై, దళితులపై, ఆదివాసీలపై మహిళలపైన ఫాసిస్టు శక్తుల దాడులు మరింతగా పెరుగుతున్నాయి. బీ.జే.పీ ప్రభుత్వం మహిళా వ్యతిరేక విధానాలతో తిరోగమన మనువాద సిద్ధాంతంతో సనాతన హిందూ ధర్మాన్ని ప్రవేశపెడుతున్నది. మహిళల వస్త్రధారణ, ప్రవర్తన, నడవడిక వంటి వన్ని నిర్దేశిస్తున్నది. మహిళలు పోరాడి సాధించుకున్న హక్కులనూ, చట్టాలను కాలరాచివేస్తున్నది. పోరాడే మహిళపై రాజ్యం అత్యాచారాన్ని ఆయుధంగా ప్రయోగిస్తున్నది. గత సంవత్సరం భారత ప్రభుత్వం మణిపూర్ కుకి ఆదివాసీ తెగ ప్రజలు నివసించే ప్రాంతంలో వున్న వనరులను దోచుకోవడం కోసం ఆ ప్రాంతంలో రెండు తెగల మధ్య ఘర్షణలు సృష్టించి కుకి తెగ ప్రజలపై జరిపిన మారణకాండ యావత్ దేశాన్ని కుదిపివేసింది. ముఖ్యంగా ఇద్దరు కుకి మహిళలను ఫాసిస్టు మూకలు పట్టపగలే నగ్నంగా ఊరేగించి అమానుషంగా అత్యాచారం చేసిన ఘటన ఫాసిజానికి పరాకాష్టగా చెప్పుకోవచ్చు. మహిళలపై ప్రయోగిస్తున్న ఈ హింసను వ్యతిరేకిస్తూ ఉద్యమిస్తున్న మహిళా మేధావులను, జర్నలిస్టులను, రచయిత్రులను, మహిళా సంఘ నేతలను క్రూరంగా హింసిస్తున్నది. బ్రాహ్మణీయ హిందుత్వ విధానాలనూ, మనువాధ సిద్ధాంతాన్ని ప్రశ్నించే, విమర్శించే మహిళా రచయిత్రు జర్నలిస్టులపై బెదిరింపులకు పాల్పడుతూ వారిని మానసికంగా హింసిస్తూ అత్యంత జుగుప్సాకరమైన ట్రోలింగ్ లకు సంఘ్ పరివార్ మూక పాల్పడుతున్నది. ఎన్ఐఏ దాడులు చేసి ఉపా వంటి కేసులతో బెయిల్ రానీయ కుండా జీవితాంతం జైలులోనిర్బంధిస్తున్నది. అవసరమైతే హత్యలు కూడా చేస్తున్నది. ఎంత హక్కులు హననం జరిగినా స్త్రీ. పురుషునికి, రాజ్యానికి బానిసగా ఉండాలని పరోక్షంగా స్పష్టం చేస్తున్నదన్నారు.మహిళా సాధికారత పేరుతో 'నారీశక్తి వందన్ అభియానియాన్-2023' 33% రిజర్వేషన్ కల్పించే బిల్లు పార్లమెంట్ ఉభయసభల్లో ఆమోదం పొంది చట్టం చేసారు. అయితే ఇది అమలులోకి రావాలంటే జనగనన, డీలిమిటేషన్ పూర్తి కావాలి. ఇవి 2026 నాటికి గాని పూర్తి కావు. ఇవి రెండు సక్రమంగా జరిగితే ఆ తర్వాత జరిగే 2029 సార్వత్రిక ఎన్నికల్లో ఈ చట్టం అమలులోకి వస్తుంది. నరేంద్రమోడీ రాబోయే ఎన్నికల ముందు ఈ చట్టాన్ని ప్రవేశపెట్టి తానేదో మహిళా ఉద్ధారకుడినని ప్రగల్బాలతో ఎన్నికల్లో మహిళల ఓట్లు కొల్లగొట్టే ఎత్తుగడ తప్ప ఇది వాస్తవంగా స్త్రీలకు సాధికారతను సాధించే చట్టమేమి కాదనీ ఆరోపించారు. ఒకవైపు ఈ చట్టం చేస్తూనే మరోవైపు సనాతన ధర్మాన్ని కాపాడడానికి బీ.జే.పీ ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తున్నది.ఏ.ఓ.బీ ప్రాంత విప్లవోద్యమంపై భాగస్వాములైన మహిళలపై రాజ్యం చేస్తున్న హింసలో 'వాకపల్లి' ఒకానొక ఘటన మాత్రమే. వాకపల్లిలో 11 మంది ఆదివాసీ మహిళలపై అత్యాచారం చేసిన గ్రేహౌండ్స్ పోలీసులను శిక్షించాలంటూ 16 సంవత్సరాల పాటు బాధిత మహిళలు అలుపెరుగని సుదీర్ఘ న్యాయపోరాటం చేసారు. వారిలో ఇద్దరు మహిళలు చనిపోయారు కూడా.

—కానీ చివరకు 2023 ఏప్రిల్ లో న్యాయస్థానం దోషులైన గ్రేహౌండ్స్ పోలీసులను నిర్దోషులుగా విడుదల చేసింది. అన్యాయానికి గురైన మహిళలు రాజ్యాంగం కల్పించిన హక్కులతో కోర్టుల ద్వారా చట్టపరంగా పోరాడాలనుకుంటే మనువాదులు, ఫాసిస్టు పాలకవర్గాలు రాజ్యమేలుతున్న పితృస్వామిక సమాజంలో చట్టాలు, కోర్టులు పీడితుల పక్షాన ఉండవనీ, అవి పాలకుల, ముద్దాయిల పక్షమేనని ఇలాంటి ఎన్నో సంఘటనలు రుజువు చేస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఎన్నో సంస్కరణలనూ, మహిళకోసం పథకాలను ప్రవేశపెడుతున్నానని ఊదరగొడుతున్నాడు. కానీ రాష్ట్రంలో అంగన్వాడీ మహిళలు తమ న్యాయమైన డిమాండ్ల కోసం నెలల తరబడి ఆందోళనలు చేస్తుంటే ఆ డిమాండ్లను పరిష్కరించకపోగా ఆ మహిళలపై పోలీసుల నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నారన్నారునేడు దేశంలో బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిజానికి వ్యతిరేకంగా అన్ని సెక్షన్ల ప్రజలు పెద్ద ఎత్తున పోరాడవలసిన అవసరం ఉన్నది పేర్కొన్నారు ముఖ్యంగా మహిళలపై అమలు జరుగుతున్న అణచివేత, దోపిడి, హింసకు వ్యతిరేకంగా మహిళలంతా సంఘటితమై బలమైన మహిళా ఉద్యమాన్ని నిర్మించాలి. సమాజ మార్పులో భాగంగానే నిజమైన మహిళా విముక్తి సాధ్యమవుతుంది. కనుక భారతదేశంలో నూతన ప్రజాస్వామిక విప్లవ లక్ష్యంతో కొనసాగుతున్న ప్రజాయుద్ధంలో మహిళలు భాగస్వాములు కావాలి. మార్చి 8 సందర్భాంగా నేడు అధికారంలో ఉన్న ఆర్ఎస్ఎస్ బీజేపా మోడీ ప్రభుత్వం మహిళపై అమలు జరుగుతున్న బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు దాడులను అన్ని రూపాలలో ప్రతిఘటించవలసిందిగా, మార్చి 8 పోరాట స్ఫూర్తిని సగర్వంగా తుఎత్తిపట్టవలసిందిగా, ఏఓబీ జోన్ వ్యాప్తంగా గ్రామ గ్రామాన సభలు, సమావేశాలు, ఊరేగింపులు జరపవల్సిందిగా ఏఓబీ ఎస్ జెడ్ సీ పిలుపునిస్తుంది.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు ఫైనల్స్ కు ముఖ్య అతిథిగా కాయల వెంకట రెడ్డి



**అక్కయ్యపాలెం, మార్చి 6, మేజర్ న్యూస్** విశాఖపట్నం ఆంధ్ర యూనివర్సిటీ ఇంజినీరింగ్ గ్రౌండ్స్ లో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించారు, ఈ కబడ్డీ పోటీలు 70 సీనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ స్టేట్ కబడ్డీ ఛాంపియన్ షిప్ పోటీలు అన్నీ రాష్ట్రంలో అన్ని జిల్లాకు జరిగినవి, ఈ కబడ్డీ పోటీలకు ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డ్ చైర్మన్ కాయల వెంకట రెడ్డి పాల్గొన్నారు, వెంకట రెడ్డి మాట్లాడుతూ కబడ్డీ అనేది భారతీయ ఆట, దాని ఆటకు శక్తి నైపుణ్యం రెండూ అవసరం. వివిధ ప్రాంతాల్లో రకరకాల పేర్లతో పిలిచేవారు. ఉదా హరణకు, భారతదేశంలోని దక్షిణ ప్రాంతాలలో చెడుగూడు లేదా హు-తు-తు, తూర్పు భారతదేశంలో హడుడు (పురు షులు), చు కిట్-కిట్ (మహిళలు) మరియు ఉత్తర భారతదేశంలో కబడ్డీ. ఇది సరళమైన మరియు చవకైన గేమ్ పెద్ద ప్లేయిం గ్ ఏరియా లేదా ఏదైనా ప్లేయింగ్ పరికరాలు అవసరం లేదు. దేశవ్యాప్తంగా రెగ్యులర్ కబడ్డీ టోర్నమెంట్లు జరుగుతాయి, యువత చదువుతో పాటు క్రీడలలో కూ డా నైపుణ్యం కలిగి ఉండాలని, క్రీడల ద్వారా ఉద్యోగ అవకాశాలు పొంది యువత కోసం బాగుండాలి అని ఉద్దేశ్యంతో పిల్లలకు హాని కలగకుండా కబడ్డీ కోర్టుకు 8 లక్షల వరకు రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు వారికి అందించడం జరిగినది అని వెంకట రెడ్డి పేర్కొన్నారు. అనంతరం రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీ నిర్వహించు కమిటీ సభ్యులు పూమాలలతో శాలువాతో సత్కరించి షీల్డ్ బహూకరించి వెంకట రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

## పెదగదిలి శివాలయంలో ఘనంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం



**ఆరిలోవ, మార్చి 6 మేజర్‌న్యూస్** :జీవీఎంసీ 12వ వార్డు పరిధిలోగల పెదగదిలి గ్రామంలో ఉన్న శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయం 23వ వార్షికోత్సవం మహాశివరాత్రి మహోత్సవాలు పురస్కరించుకొని బుధవారం శివపార్వతుల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. వేకువ జాము నుండే భక్తులు ఆలయానికి చేరుకొని శివపార్వతుల కళ్యాణ మహోత్సవంలో పాల్గొని మహా శివుని దర్శించుకున్నారు. అనంతరం ఆలయం ప్రాంగణంలో మహా అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశాఖ పార్లమెంట్ సభ్యులు ఏం వివి సత్యనారాయణ, 12వ వార్డు కార్పొరేటర్ అక్క రమాని రోహిణి రామన్ హాజరై భక్తులకు ప్రసాదం అందజేశారు. స్వామివారి ప్రసాదం స్వీకరించేందుకు చుట్టుపక్కల గ్రామ ప్రజలు సుమారు 3 వేల మంది స్వామివారి ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు గొలగాని శ్రీనివాసరావు, బొట్ట కనకరాజు , ఆలయ అధ్యక్షులు కోల బంగారయ్య, కార్యదర్శి చల్ల రాజు, క్యాషియర్ హేమ సుందర్ తో పాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### పొట్నూరు గ్రామంలో మెగా వైద్య శిభిరానికి ప్రజల నుండి మంచి స్పందన.

**పద్మనాభం,మార్చి6,మేజర్ న్యూస్:** మండలంలో పొట్నూరు గ్రామంలో బుదవారం జిమ్.సర్.ఆసుపత్రి, గీతం డెంటల్ ఆసుపత్రి సౌజన్యంతో గీతం యూనివర్సిటీ అధ్యక్షుడు మతుకుమిల్లి శ్రీభరత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య మెగా శిభిరానికి ప్రజల నుండి మంచి స్పందన లభించింది. ఆయా ఆసుపత్రిల నుండి శిభిరానికి వచ్చిన పలు శాఖల వైద్య నిపుణులు సుమారు 185 మందికి వైద్య చికిత్సలు చేసారు. అలాగే ఈ శిభిరాన్ని సందర్శించిన భీమిలి టీడీపీ ఇన్ చార్జి కోరాడ రాజుబాబు రోగులకు ఉచితంగా మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు కె.రమణ, మాజీ జెడ్పీటీసీ కె.దామోదరరావు, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు లీలావతి, మాజీ అధ్యక్షుడు నగేషకుమార్,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మజ్జి నందీష్, నాయకులు రొబ్బు సూర్యనారాయణ,గంగరాజు, సంగుశ్రీను, ఎర్రినాయుడు, సుమంత నాయుడు పాల్గొన్నారు.

# విమ్స్ లో అందుబాటులో నాణ్యమైన వైద్య సేవలు

**-గత రెండేళ్లగా విమ్స్ అభివృద్ధికి ప్రభుత్వం కృషి**

**-మూడంతులు పెరిగిన ఓపి ఐపి రోగుల సంఖ్య**

**-గ్యాస్ట్రోఎంటరాలజీ బర్న్స్ వార్డు తో మరిన్ని సేవలు అందుబాటులోకి**

**-రెండు కోట్ల రూపాయలతో అత్యాధునిక పరికరాలతో గ్యాస్ట్రోఎంటరాలజీ విభాగం ప్రారంభం**

**-జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ మల్లికార్జున**



**విశాఖపట్నం,మార్చి 6 మేజర్‌న్యూస్:**విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ( విమ్స్) నందు మెరుగైన నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ మల్లికార్జున్ తెలిపారు. బుధవారం రెండు కోట్ల రూపాయలతో అత్యాధునిక పరికరాలతో కూడిన గ్యాస్ట్రోఎంటరాలజీ విభాగాన్ని, బర్న్స్ వార్డు ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన రెండేళ్లగా విమ్స్ ఆసుపత్రి అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం విశేష కృషి చేస్తుందన్నారు. ఇప్పటికే అవసరమైన వైద్యులు, పారామెడికల్, ఇతర సిబ్బందిని పూర్తిస్థాయిలో ప్రభుత్వం నియమించింది అన్నారు. తద్వారా అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు విమ్స్ హాస్పటల్ లో అందుబాటులోకి వచ్చాయన్నారు. గడిచిన రెండేళ్లగా ఓ పి, ఐ పి మూడంతులు పెరిగిందన్నారు.

**రూ .2కోట్లతో గ్యాస్ట్రోఎంటరాలజీ విభాగం**

అత్యాధునిక వైద్య పరికరాలతో కూడినటువంటి గ్యాస్ట్రోఎంట్రాలజీ విభాగం విమ్స్ హాస్పటల్ అందుబాటులోకి వచ్చిందన్నారు. ఇందుకోసం రెండు కోట్ల రూపాయలను ఖర్చు చేయగా అందులో ప్రభుత్వం రూ.1.44 కోట్లు, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ రూ.53 లక్షల రూపాయల విలువైన పరికరాలను అందజేయడం జరిగిందన్నారు. వీటి ద్వారా గ్యాస్ట్రోఎంట్రాలజీకి సంబంధించినటువంటి సర్జరీలను, వైద్య పరీక్షలను సులభంగా రోగులకు అందించవచ్చు అన్నారు. ఈ విభాగానికి సంబంధించి ఇద్దరు గ్యాస్ట్రోఎంట్రాలజీ వైద్యులు, ఒక సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ వైద్యులు విమ్స హాస్పిటల్ లో అందుబాటులో ఉన్నారు అన్నారు..

**18 బెడ్స్ తో బర్న్స్ వార్డు**

అగ్ని ప్రమాదంలో కాలిపోయిన రోగులు కోసం విమ్స్ ఆస్పత్రిలో ప్రత్యేకంగా 18 బెడ్స్ తో అత్యాధునిక సదుపాయాలతో అందుబాటులోకి తీసుకొని రావటం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ వార్డు నందు 40 శాతం కంటే తక్కువ కాలిన వారికి చికిత్స చేయడం జరుగుతుందన్నారు.

**ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత వైద్య సేవలు..**

విమ్స్ ఆసుపత్రి నందు అన్ని రకాల సర్జరీలు ఇతర వైద్య సేవలను ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా చేయడం జరుగుతుందని కలెక్టర్ మల్లికార్జున్ తెలిపారు. కార్పొరేట్ ఆసుపత్రికి దీటుగా అభివృద్ధి చేసిన విమ్స్ ఆస్పత్రి ఉత్తరాంధ్ర ప్రజలకు ఒక వరం అన్నారు. ఈ కార్యక్రమంలో విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కె. రాంబాబు, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నా

# రైతుల ఖాతాల్లో రూ.37.13 లక్షల పెట్టుబడి రాయితీ జమ

**ఇప్పటివరకు రూ.100.40 లక్షలు**

**రైతులకు ఇన్ పుట్ సబ్సిడీ విడుదల**

**ఏజిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లిఖార్జున**



**విశాఖపట్నం,మార్చి 06, మేజర్‌న్యూస్:**జిల్లాలో గతేడాది డిసెంబర్ మాసంలో సంభవించిన మిచాంగ్ తుఫాను వలన నష్టపోయిన రైతులకు ఇన్ పుట్ సబ్సిడీని రైతుల ఖాతాల్లో నేడు జమ చేసినట్లు జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లిఖార్జున పేర్కొన్నారు. 2023 సం.లో వచ్చిన కరువు, మిచాంగ్ తుఫాన్ ప్రభావంతో సంభవించిన అధిక వర్షాల వలన నష్ట పోయిన వ్యవసాయ, ఉద్యాన వన రైతులకు ఇన్ పుట్ సబ్సిడీని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి బుధవారం బటన్ నొక్కి నేరుగా వారి ఖాతాల్లో జమచేశారుజిల్లా స్థాయిలో ఈ కార్యక్రమం కలెక్టర్ కార్యాలయ వీడియో సమావేశ మందిరంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లిఖార్జున, డిసిసిబి చైర్మన్ కోలా గురువులు,జిల్లా వ్యవసాయ అధికారి కె.అప్పలస్వామితో కలిసి పాల్గొన్నారు.మిచాంగ్ తుఫాను ప్రభావంతో జిల్లాలోని 4 మండలాల్లో గల 218.43 హెక్టార్లలో 826 మంది రైతులకు నష్టం వాటిల్లిందని అన్నారు. వారందరికీ రూ.37.13 లక్షల ఇన్ పుట్ సబ్సిడీని నేడు రైతుల ఖాతాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి జమ చేసినట్లు కలెక్టర్ చెప్పారు. అనంతరం నమూనా చెక్కును రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 2019 సం. ఖరీఫ్ నుండి 2023సం. మిచాంగ్ తుఫాను వరకు మొత్తం 693.03 హెక్టర్లలో 3,369 మంది రైతులకు రూ.100.40 లక్షల ఇన్ పుట్ సబ్సిడీని చెల్లించి నట్లు చెప్పారు. విపత్తుల కారణంగా 33 శాతం కంటే ఎక్కువ పంటలు నష్టపోయిన రైతులకు రాబోయే సీజనులో పంటలు తీసుకోవడానికి లేదా దిగుబడి తగ్గింపును భర్తీ చేయడానికి అవసరమైన విత్తనం, ఎరువులు, ఇతర ఇన్ పుట్ లను కొనుగోలు చేయడానికి సహాయం చేయడం కోసం ఇన్ పుట్ సబ్సిడీని ప్రభుత్వం విడుదల చేస్తున్న సంగతిని కలెక్టర్ గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కోలా గురువులు, జిల్లా వ్యవసాయ అధికారి కె.అప్పలస్వామి, రైతులు తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధి పనులకు నగర మేయర్ శంకుస్థాపన

**ఆరిలోవ , మార్చి 6,మేజర్‌న్యూస్:** విశాఖ నగర అభివృద్దే లక్ష్యంగా నగరంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు బుధవారం ఆమె రెండవ జోన్ 10, 12 వార్డులలో తూర్పు నియోజకవర్గం ఎంవివి సత్యనారాయణ, అక్క రమాని రోహిణి రామన్ తో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్సార్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో నగర ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. శాంతినగర్ తదితర ప్రాంతాలలో సుమారు కోటి 60 లక్షల వ్యయంతో కమ్యూనిటీ హాలు గెడ్డలకు, ఆర్.సి.సి. వాటర్ డ్రైన్లు నిర్మాణానికి, 12వ వార్డులో శ్రీకాంత్ నగర్ తదితర ప్రాంతాలలో సుమారు 31.39 లక్షల వ్యయంతో చైన్ మెస్ లింకు కల్వర్టులు, రిటైనింగ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేసామన్నారు. అలాగే వార్డులో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.అనంతరం పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ విశాఖ అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కోట్లాది రూపాయలు వెచ్చించి



అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. నగర సుందరీకరణలో భాగంగా విశాఖ తీర ప్రాంతాన్ని సుందర నగరంగా తీర్చిదిద్దడం జరిగిందని, ముఖ్యమంత్రి విశాఖను పరిపాలనా రాజధానిగా అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపార ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ అక్క రమాని రోహిణి రామన్, వైయస్సార్సీపి నాయకులు, జివిఎంసి ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.